
ఈనాడు మెదక్

ఆదివారం 7 జనవరి 2018 | 16 పేజీలు

నమ్మకాన్ని వమ్ము చేయను

ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి



ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ చందనాదీప్తి

'జన్మనిచ్చింది తల్లిదండ్రులైతే... రాజకీయ జన్మనిచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్.. వారి రుణాన్ని తప్పక తీర్చుకుంటా.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను' అని ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఎంతో నమ్మకంతో తనను ఎమ్మెల్యేగా గెలిపించి, మీ ఆడబిడ్డగా ఆదరిస్తున్నారు. మీ ఆకాంక్షల మేరకు నడుచుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా ఉపసభాపతి జన్మదిన వేడుకలు జరిగాయి. ఆమె అభిమానులు, తెరాస నేతలు, కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు. ఇక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు, పార్టీ నేతలు ఉపసభాపతిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

– న్యూస్‌టుడే, మెదక్ కలెక్టరేట్

బడుల్లో వెజ్ బిర్యానీ



ప్రతి శనివారం విద్యార్థులకు వడ్డింపు ● కొత్త మెనూ అమలు

న్యూస్‌టుడే, మెదక్:

ప్రతి రోజూ పప్పు, కూరగాయలు, సాంబారుతో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులు శనివారం వేడి వేడి వెజ్‌బిర్యానీ తిన్నారు. కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం



మక్తభూపతిపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వెజ్ బిర్యానీ వడ్డిస్తున్న ఉపాధ్యాయులు

వంట నిర్వాహకులు భోజనం వండి వడ్డిస్తున్నారు. ఇటీవల మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించిన కేంద్ర బృందం మరింత బలవర్థక ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో మెనూ మార్చాలని నిర్ణయించింది. సర్కారు బడిలో చదివే విద్యార్థులందరూ పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారే అయినందున చాలా మంది ఉదయం అల్పాహారం తినకుండానే బడికి వస్తున్నట్టు గుర్తించారు. దీంతో వారిలో పోషకాహార లోపం తలెత్తుతున్నట్టు తేల్చారు. ఈ మేరకు మధ్యాహ్న భోజనం మెనూ మార్చాలని నిర్ణయించారు. వారానికి ఒకరోజు వివిధ రకాల కూరగాయలు, బఠానీలు, శనగలు, మీల్‌మేకర్ వినియోగించి వెజ్ బిర్యానీ తయారు చేసి పెట్టాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. దీంతో కొత్త మెనూ అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కిషన్ అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో శనివారం జిల్లాలోని సర్కారు బడుల్లో వెజ్ బిర్యానీ విద్యార్థులకు వడ్డించారు.

రుచికరంగా.. పలు పాఠశాలల్లో క్యారట్, బీర్నీస్, బఠానీ, లవంగాలు తదితర దినుసులు వేసి వెజ్‌బిర్యానీ రుచికరంగా తయారు చేశారు. పలు చోట్ల మండల విద్యాధికారులు కొత్త మెనూతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో ప్రాథమిక పాఠశాలలు 623, ప్రాథమికోన్నత 133, ఉన్నత 143, ఆదర్శ పాఠశాలలు ఏడు ఉన్నాయి. వాటిల్లో 97,435 మంది విద్యార్థులున్నారు. ప్రతి శనివారం ఒకే రకగా కాకుండా మార్పు ఉండేలా కేంద్ర బృందం మెనూ సూచించింది. దీని ప్రకారం ఒక్కో శనివారం ఒక్కో రకంగా... బఠానీ పలావ్, కూరగాయల కుర్మా, కాబూలీ శనగలు, కూరగాయల బిర్యానీ, మీల్‌మేకర్ బిర్యానీ, కూరగాయల కుర్మా, పెసర పప్పుతో కిచిడీ, చట్నీ, అన్నం, టమాటా ఎండు బఠానీల కూర, అన్నం పెసరపప్పు, సోయా చిక్కుడు కూరతో భోజనం వండి విద్యార్థులకు వడ్డించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

స్వచ్ఛత పాటిద్దాం

జిల్లా కేంద్రంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి...ప్లకార్డులు చేత పట్టి.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ నినాదాలు చేశారు. పురపాలిక అధ్యక్ష ఉపాధ్యక్షులు మల్లికార్జునగౌడ్ అశోక్, కమిషనర్ ప్రసాద్‌రావు తదితరులు పరిశుభ్రతతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

– మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే



ధూపం.. దీపం.. నైవేద్యం..!

- చిన్న ఆలయాలకు కొత్త వెలుగులు
- ఉమ్మడి జిల్లాలో భారీగా దరఖాస్తులు
- ఈనెల 9 నుంచి పరిశీలన

న్యూస్‌టుడే, వర్గల్

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం నిరాదరణకు గురవుతున్న ఆలయాలకు పూర్వవైభవం కల్పించటంతో పాటు, గ్రామాలకు దూరమైన అర్చకులకు ఉపాధి కల్పించి.. తిరిగి రప్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం ధూప దీప నైవేద్య పథకం ప్రవేశపెట్టింది. ఎన్నో దేవాలయాలకు నిలయంగా ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి అధికసంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అర్హమైన వాటిని ఎంపిక చేయటానికి అధికారులు, అర్చక సంఘం ప్రతినిధుల బృందం మంగళవారం నుంచి పరిశీలన చేపట్టనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పూర్వం ఎంతో ఆదరణ కలిగిన ఆలయాలకు ధూపదీపం కూడా కరవైంది. ఇదే సమయంలో అర్చకవృత్తిలో కొనసాగలేక పలువురు గ్రామాల నుంచి వలసబాట పడుతున్నారు. ముఖ్యంగా గ్రామాలలో సనాతన ధర్మ కార్యక్రమాలు నిర్వహించేవారు కరవవుతున్నారు. దీనిని నివారించాలన్న లక్ష్యంతో సదరు

...మిగతా 7లో



గజ్వేల్ పట్టణ పరిధిలోని క్యాసారం శివాలయం..

వాణిజ్య కొనుగోళ్లకు సీసీఐ సై..!



- పత్తి ధర మరింత పెరిగే అవకాశం
- అన్నదాతల పెదవి విరుపు
- వ్యాపారులకు లాభాల పంట

గజ్వేల్, న్యూస్‌టుడే

భారత పత్తి సంస్థ (సీసీఐ) వాణిజ్య కొనుగోళ్లకు శ్రీకారం చుట్టింది. మార్కెట్ యార్డులోకి రైతులు తీసుకొస్తున్న పత్తిని మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు రావటంతో ప్రక్రియను ప్రారంభించారు. సిద్దిపేట జిల్లాలో తొలుత గజ్వేల్ మార్కెట్ యార్డులో శుక్రవారం 1280 క్వింటాళ్లను (క్వింటా రూ. 4800 చొప్పున) సీసీఐ అధికారులు ఖరీదు చేశారు. ప్రైవేటు వ్యాపారులు క్వింటాలుకు రూ. 5011 చొప్పున చెల్లించారు. అధికశాతం మంది రైతులు ఇప్పటికే పత్తిని తక్కువ ధరకే అమ్ముకున్న తరువాత, సీజన్ ముగిసే సమయంలో సీసీఐ ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది వ్యాపారులకు లాభం చేకూర్చేందుకేనని రైతులు వాపోతున్నారు. సదరు సంస్థ 2011లో ఇలాగే వాణిజ్యపరంగా కొనుగోలు చేసింది. ఆ సందర్భంలో క్వింటాలు పత్తి ధర అమాంతం రూ. 7500 వరకు పెరిగింది. గతేడాది అక్టోబరు నుంచి కనీస మద్దతు ధర రూ. 4320 కొనుగోలు చేసిన సంస్థ.. మళ్లీ ఏడేళ్లకు వాణిజ్యపరంగా రంగంలోకి దిగటంతో మార్కెట్‌లో అంచనాలు మారిపోయే పరిస్థితి నెలకొంది.

ఇప్పటికే 13 లక్షల క్వింటాళ్లకు పైగా..

గడిచిన ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 97 వేల మంది 2.15 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. మొత్తంగా 17.25 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు వ్యవసాయ అధికారుల అంచనా. గత అక్టోబరు తొలి వారం నుంచే జిల్లాలో పత్తి క్రయవిక్రయాలు షురూ అయ్యాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర (క్వింటాలు రూ. 4320) దక్కేందుకని జిల్లాలో 9 సీసీఐ కేంద్రాలతోపాటు 21 జిన్నింగ్ మిల్లులో కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిల్లో ఇప్పటిదాకా 30,866 క్వింటాళ్ల (సీసీఐ ద్వారా)ను కొనుగోలు చేయగా.. ప్రైవేటు వ్యాపారులు దాదాపు 5.40 లక్షల క్వింటాళ్లు

...మిగతా 7లో

పక్కదారి పట్టనుందా..?

మార్కెట్ యార్డుల్లోకి రైతులు తీసుకొచ్చే పత్తిని మాత్రమే వాణిజ్యపరంగా కొనుగోలు చేయాలని ఆదేశాలు వచ్చినా.. ఈ ప్రక్రియ పక్కదారి పట్టే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే రైతుల వద్ద తక్కువకే కొనుగోలు చేసిన వ్యాపారులు.. మళ్లీ అదే రైతులతో పెరిగిన ధరకు సీసీఐకి అంటగట్టే వీలు లేకపోలేదు. అంటే వ్యాపారులకు లబ్ధి చేర్చినట్లుగా ఉందన్న విమర్శలు వస్తున్నాయి. మార్కెట్‌ను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ కొనుగోళ్లు సాగించే వ్యాపారులకు పత్తి పంట ఏటా సంపత్తిగా మారుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి.. బేళ్లుగా మార్చుకుని నిల్వ చేసుకున్న వ్యాపారులకు పెరిగిన ధర కలిసొస్తోంది. సీసీఐ నిర్ణయంతో మరింత ధర పెరిగే అవకాశాలు ఉండటంతో వ్యాపారులకు లాభాల పంట పండనుందని రైతులు అంటున్నారు.

చితికిపోతున్న చేనేత కుటుంబం

న్యూస్‌టుడే, దుబ్బాక

నరాలనే దారాలుగా చేసి.. రంగు రంగుల చీరలను నేసిన నేతన్నలు... రంగు వెలిసిన జీవితాన్ని గడుపుతున్నారు. చేతి వృత్తుల్లో మేటిగా వెలుగొందిన చేనేత... నేడు కన్నీళ్ల కలబోతగా మారింది. పోగులు చూసి చూపు మందగించి... రాట్నం తిప్పి చేతులుడిగిపోతున్నాయి. నేత కూర్పులో నేర్పు ఉన్నా వారి జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదు. తన జీవితంలో ఐదు దశాబ్దాల కాలాన్ని అంకితం చేసినా... నేడు దుర్భర జీవితాన్ని గడుపుతున్న నేతన్న ఆలేటి భూమయ్య కుటుంబ దుస్థితి ఇది.

రోజు కూలీ రూ.వంద లోపే!

దుబ్బాక పట్టణానికి చెందిన ఆలేటి భూమయ్య గత 50 సంవత్సరాల నుంచి చేనేత కార్మికుడిగా పనిచేస్తూ జీవనాన్ని గడుపుతున్నాడు. అతని భార్య రామవ్వ బీడీ కార్మికురాలిగా పనిచేసేది. గత రెండు సంవత్సరాల నుంచి ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. పక్షవాతం రావడంతో మంచంలో నుంచి లేవలేని పరిస్థితుల్లో ఉంది. సొంత ఇల్లు లేకపోవడంతో ఇన్ని రోజులు అద్దె ఇంట్లో ఉంటూ జీవనాన్ని కొనసాగించారు. ఇల్లు కిరాయి కట్టడానికి డబ్బులు లేకపోవడంతో యజమానులు ఖాళీ చేయించారు. దీంతో భూమయ్య కుటుంబం రోడ్డుపాలయింది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న భార్య రామవ్వను బతికించుకోడానికి 75 సంవత్సరాల వయస్సు ఉన్న భూమయ్య చేనేత కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజంతా ఆయన కష్టపడితే రూ.100లోపే కూలీ వస్తోంది. భార్య మందులకే సరిపోవు. ఏం తినాలో తెలియక పస్తులుండాల్సి పరిస్థితి ఆ కుటుంబానిది. ఫ్లెక్సీలు, కట్టెలతో ఓ చేనేత కార్మికుడి స్థలంలో చిన్నపాటి గుడిసె వేసుకుని అందులో గత వారం రోజుల నుంచి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. కుమారుడు విజయ్ ఉపాధిలేక ఇంటి వద్దే ఉంటూ తల్లిని చూసుకుంటున్నాడు. రామవ్వకు చికిత్స చేయించి కుటుంబానికి ఉపాధి కల్పించాలని పలువురు చేనేత కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దుబ్బాక జడ్పీటీసీ సభ్యురాలు గౌతమి.. భూమయ్య కుటుంబానికి చేయూతను అందించారు. కుటుంబానికి కావాల్సిన బియ్యం, సామగ్రిని ఇచ్చారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.



భూమయ్య కుటుంబీకుల నివాసం



అనారోగ్యంగా ఉన్న భార్య పక్కన భూమయ్య



సిద్దిపేటలో భాగ్యతో మాట్లాడుతున్న పాలనాధికారి వెంకటరామరెడ్డి

'భాగ్య'కు అండగా నిలవాలి

కలెక్టర్‌కు మంత్రి హరీశ్ ఆదేశం

'కస్తూర్బా'లో చేర్పించిన అధికారులు

సిద్దిపేట, చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం కస్తూరిపల్లికి చెందిన భాగ్య దయనీయ స్థితిపై 'ఈనాడు' దినపత్రికలో అ'భాగ్య' శీర్షికన శనివారం ప్రచురితమైన కథనానికి రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పందించారు. కన్నీటి గాథ తెలుసుకొని చలించిపోయారు. ప్రభుత్వం ద్వారా అండగా నిలవాలని పాలనాధికారి వెంకటరామరెడ్డిని ఆదేశించారు. దీంతో మండల అధికారుల ద్వారా కలెక్టర్ ఆమెను సిద్దిపేట రప్పించారు. యోగక్షేమాలపై ఆరా తీశారు. దయనీయ స్థితి తెలుసుకొని చలించిపోయారు. ఆవాసం కల్పించి ఉన్నత చదువు చదివిస్తామనీ, లేదంటే విద్యార్హత ఆధారంగా తాత్కాలిక ఉద్యోగ కల్పనకు చర్య తీసుకుంటామని భాగ్యకు వెంకటరామరెడ్డి భరోసా ఇచ్చారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదనీ, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమెకు ధైర్యం చెప్పారు. భాగ్యకు ఏ అవసరం ఉన్నా అందించే దిశగా చర్యలు చేపట్టాలని భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ వసంతకుమారిని ఆదేశించారు. తాత్కాలికంగా చిన్నకోడూరు మండలం అల్లీపూర్ కస్తూర్బాలో ఆవాసం కల్పించాలని తహసీల్దారు రాజిరెడ్డిని ఆదేశించగా, వారు శనివారం రాత్రి భాగ్యను అక్కడ చేర్చారు. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పాలనాధికారి వెంకటరామరెడ్డి, అధికారులకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా రామచంద్రారెడ్డి



రామాయంపేట, న్యూస్‌టుడే: టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా రామచంద్రారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి హీరాలాల్, రాష్ట్ర కౌన్సిలర్ రామచంద్రంలు ఆయనకు నియామక పత్రం అందజేశారు. సంఘం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాంచంద్రారెడ్డి తెలిపారు.

9న లూయీస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంధుల అక్షర ప్రదాత లూయీస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను ఈనెల 9న కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి జ్యోతి పద్మ తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు జరిగే వేడుకలకు అంధులు హాజరు కావాలని కోరారు.

రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాలి

రక్షణ సమితి డిమాండ్

మెదక్, న్యూస్‌టుడే: రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం రైతులకు బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలోని రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 8వ తేదీన మెదక్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వడ్డీ భారం భరించలేని రైతులు తమ పొలం తాలూకు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్సు ప్రతితో ఆరోజు కలెక్టరేట్‌కు రావాలని సూచించారు.

భర్తపై కేసు

కౌడిపల్లి: అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. వివరాలు ఇలా.. కౌడిపల్లి గ్రామ పంచాయతీ బతుకమ్మ తండాకు చెందిన పత్‌లావత్ సురేఖ, సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడ గ్రామానికి చెందిన కిషన్‌లు రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆరు నెలల తర్వాత అదనంగా రూ.20 వేలు కట్నంగా తీసుకురావాలంటూ భర్త కిషన్ వేధింపులకు గురిచేశాడు. ఈ విషయంలో పెద్దలు జోక్యం చేసుకొని పలుసార్లు పంచాయితీ సైతం నిర్వహించారు. గతేడాది డిసెంబరు 21న కట్నం తీసుకురావాలని సురేఖను పుట్టింటికి పంపించాడు. ఈ విషయమై బాధితురాలైన సురేఖ శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త కిషన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై వివరించారు.

'రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు'

కొప్పులపల్లి, వెల్దుర్తి: 'వ్యవసాయం రైతులకు భారంగా మారింది.. ఖర్చులన్నీ పెరిగిపోయాయి.. సాగు గిట్టుబాటు కావడం లేదు.. ఈ పరిస్థితుల్లో అధైర్యపడవద్దని, ఆత్మహత్యలు చేసుకోవద్ద'ని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరిరావు సూచించారు. శనివారం వెల్దుర్తి మండలం కొప్పులపల్లిలో చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడిన రైతు పరశురాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయడానికి, పిల్లలను గురుకులంలో చేర్పించేందుకు చొరవ చూపుతామని చెప్పారు. త్వరలోనే మల్లన్నసాగర్ ద్వారా హల్దీవాగులోకి నీరు విడుదల చేయించడానికి, అలాగే కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా పనులు చేపడుతోందని, ఎవరూ ఆందోళన చెందొద్దని స్పష్టంచేశారు. ఈ క్రమంలో శ్రీహరిరావు గ్రామస్థుల సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. రైతు రక్షణ సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు జలాల్‌పూర్ వెంకటేశం, సత్యనారాయణ, కొప్పులపల్లికి చెందిన తెరాస జిల్లా నాయకుడు కిషన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



కొప్పులపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న శ్రీహరిరావు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మరొకరికి తీవ్రగాయాలు ● బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్థుల రాస్తారోకో

చేర్యాల: చేర్యాల శివారు బండపల్లి క్రాస్‌రోడ్డు సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా. . జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లింగంపల్లికి చెందిన బండి రాములు, పుట్ట రమేశ్‌లు ద్విచక్ర వాహనంపై చేర్యాలకు వస్తున్నారు. చేర్యాల నుంచి చుంచనకోటకు వెళ్తున్న ట్రాక్టరు ఎదురుగా రావడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వారు తారురోడ్డు కిందికి దిగారు. ఈ క్రమంలో సైడ్‌బర్మ్‌లు దెబ్బతిన్న తారురోడ్డుతో అదుపు తప్పి ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడిపోయారు. వీరిలో రాములు తల పైనుంచి, రమేశ్ కాలు పైనుంచి ట్రాక్టరు చక్రం వెళ్లింది. దీంతో రాములు అక్కడికక్కడే మృతి చెందగా, రమేశ్ కాలు, చేయి విరిగిపోయాయి. క్షతగాత్రుడిని వెంటనే చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.



చేర్యాలలో రాస్తారోకో చేస్తున్న లింగంపల్లి గ్రామస్థులు



రాములు (పాతచిత్రం)

గ్రామస్థుల ఆందోళన

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాములు, గాయపడిన రమేశ్‌లపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాలని కోరుతూ లింగంపల్లి గ్రామస్థులు ఆందోళనకు దిగారు. చేర్యాలలోని రాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు జరగకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, కల్వర్టు వద్ద తవ్వి వదిలేయడంతో వాహనం అదుపు తప్పి కింద పడిపోయారని, సంబంధిత అధికారులు, గుత్తేదారులు వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని నినాదాలు చేశారు. దాదాపు గంటసేపు నిరసన తెలపడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

ఫీజుల పెంపును ఉపసహరించుకోవాలి

సిద్దిపేట అర్బన్: కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు పెంచితే ఊరుకునేది లేదని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి రమేష్ అన్నారు. సిద్దిపేటలో శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ మాట్లాడారు. ఎన్నికల ముందు తెరాస అధికారంలోకి వస్తే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడేమో వాటికే అనుకూలంగా ఫీజులు పెంచుకునే విధంగా నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. తిరుమలరావు కమిటీ సిఫార్సులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల పెంపు వల్ల విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక మొత్తంలో ఆర్థిక భారం పడనుందని, దీన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టంచేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి రవి, ప్రతినిధులు అరవింద్, సాదిక్, శశాంక్, మధు, అకాశ్, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

అయుత ధర్మదీక్షకు సంపూర్ణ మద్దతు: టీపీటీఎఫ్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన అయుత ధర్మదీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కాముని రమేశ్, ప్రధాన కార్యదర్శి హీరాలాల్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని సంఘం ఆధ్వర్యంలో ఇదివరకే ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

సిద్దిపేట టౌన్: నూతన పింఛను విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గజ్వేల్‌లో టీఎస్‌సీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొనమల్ల రాములు, ప్రధాన కార్యదర్శి విజేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ధర్మదీక్షకు సంఘం జిల్లా శాఖ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీపీఎస్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సీపీఎస్ రద్దు చేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. పాత పింఛను విధానం పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టంచేశారు. సంఘం ప్రతినిధులు వెంకటరమణ, జానకిరాములు, తిరుపతి, జమీర్, బాపురెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇక ఈ చెరువులు.. ఓ జ్ఞాపకం..!


కొండపోచమ్మ చెరువు కట్ట వద్ద పోస్తున్న మట్టి

● శిఖం భూముల్లో నింపుతున్న మట్టి
● యథేచ్ఛగా స్థిరాస్తి వ్యాపారుల ఆగడాలు

న్యూస్‌టుడే, చేర్యాల

దశాబ్దాల నాటి చెరువులు కాలగర్భంలో కలిసిపోనున్నాయి.. స్థిరాస్తి వ్యాపారుల అడ్డదారి పనులతో కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.. సాగు, తాగు నీటి అవసరాలకు తవ్వించిన ఈ నీటివనరులు కాస్త అక్రమార్కుల చేతుల్లో మాయమవుతున్నాయి.. రోజురోజుకు వాటిల్లో మట్టి వేస్తూ పూడ్చివేస్తుండటంతో లోతు ప్రాంతాలు కాస్త మైదానాలుగా మారిపోతుండటం గమనార్హం.

చేర్యాల మండల కేంద్రంలోని కుడిచెరువు, మండలంలోని నాగపురి శివారు కొండపోచమ్మ చెరువులు రోజురోజుకు పూడుకుపోతున్నాయి. ఆయా వనరుల శిఖంలో పట్టా భూములని చెబుతూ రియల్టర్లు విక్రయిస్తున్నారు. చేర్యాల పట్టణవాసులకు దాహం తీరుస్తూ, వందల ఎకరాలకు సాగునీరు అందిండంతో పాటు భూగర్భజలాల పెంపునకు దోహదపడుతున్న కుడి చెరువు, కొండపోచమ్మ, నల్లపోచమ్మ దేవతల దర్శనానికి ఏటా వచ్చే లక్షలాది మంది భక్తులకు కోనేరుగా వినియోగిస్తున్న నాగపురి ఊర, కొండపోచమ్మ చెరువులు ఇక ఓ జ్ఞాపకంగానే మిగిలిపోనున్నాయి. రానున్న తరానికి ఇక్కడ పెద్ద నీటి వనరులుండేవని కథలుగా చెప్పుకొనే రోజులు వస్తాయేమో మరి.


కొండపోచమ్మ చెరువు మత్తడిని అధికారులకు చూపుతున్న గ్రామస్థులు

అధికారుల అలసత్వం..

అధికారులు అలసత్వం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి దాపురించేలా ఉంది. చెరువులను స్థిరాస్తి వ్యాపారులు మూసేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. రైతుల పట్టా భూములను కొనుగోలు చేసిన రియల్టర్లు చెరువుల శిఖం భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారు.

ఎఫ్‌టీఎల్ నిర్ధరణ అయోమయం..

చేర్యాల పట్టణాన్ని ఆనుకొని ఉన్న కుడి చెరువుకు 202 సర్వే నెంబరులో 60.21 ఎకరాల శిఖం భూమి ఉంది. ఇది నిండితే శిఖం భూమితో పాటు పక్కనే ఉన్న సర్వే నెంబర్‌లోని భూములు సైతం నీటిలో మునిగిపోతాయి. వాస్తవంగా వనరు పూర్తిగా నిండితే నీరు ఏ మేరకు నిల్వ ఉందో, దాన్ని నిర్ధారిస్తూ నీటిపారుదల శాఖాధికారులు 'ఎఫ్‌టీఎల్' (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిని నిర్ధారించి, హద్దులు ఏర్పాటుచేయాలి. అయితే ఐబీ అధికారులు పొంతన లేకుండా రెండు మూడుసార్లు ఎఫ్‌టీఎల్‌ని చూపుతూ పంచాయతీకి లేఖలు ఇచ్చారు. 2013లో శిఖం కేవలం 3.09 ఎకరాలు ఉన్నట్లు ప్రకటించారు. అయితే శిఖం భూమిని ఆనుకొని ఉన్న పట్టాభూమిని కొంతమంది రియల్టర్లు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశారు. ఆ ప్రాంతాన్ని వ్యవసాయ భూమి నుంచి నిర్మాణాల కోసం (ల్యాండ్ కన్వర్షన్) రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోగా అనుమతించడం గమనార్హం.

కబ్జా పర్వానికి తెర తీసి..

నాగపురి శివారులో వెలిసిన కొండపోచమ్మ, నల్లపోచమ్మ ఆలయాల పాదాలను కడగినట్టుగా ఉంటుంది 'కొండపోచమ్మ చెరువు'. రెవెన్యూ రికార్డుల ప్రకారం 831 సర్వే నంబరులో 22.02 ఎకరాల విస్తీర్ణంలో శిఖం ఉంది. గతంలో దాదాపు 105 ఎకరాల ఆయకట్టు ఉండేది. ప్రస్తుతం కొందరు స్థిరాస్తి వ్యాపారులు రైతుల వద్ద భూములు కొనుగోలు చేసి, చెరువు శిఖాన్ని ఆనుకొని ఉన్న స్థలాలను కొనుగోలు చేసి, అభివృద్ధి పేరుతో మట్టి పోసి చదును చేస్తున్నారు. గతంలో ఓ వ్యాపారి తన వెంచర్‌లోకి వెళ్లడానికి ఏకంగా శిఖం భూమి నుంచి రోడ్డు వేసుకున్నా పట్టించుకున్న వారే కరవయ్యారంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఆలయాల మధ్య ఉన్న చెరువు చుట్టూ భూములకు విపరీతమైన డిమాండు ఉండటం వల్ల కబ్జా పర్వానికి తెరతీశారు.

నిబంధనలకు వ్యతిరేకంగా..

60.21 ఎకరాల శిఖం ఉన్న చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి కేవలం 3.09 ఎకరాలే ఉండటమేమిటని అప్పటి వరంగల్ జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో నీటి పారుదలశాఖ అధికారులు నాలుగేళ్ల క్రితమే మళ్లీ సర్వే చేసి, 60.21 ఎకరాల శిఖం కాకుండా పలు సర్వేనెంబర్లలో మరో 33 ఎకరాల మేరకు ఎఫ్‌టీఎల్ పరిధి ఉన్నట్లు నిర్ధారిస్తూ గ్రామ పంచాయతీకి ఐబీ అధికారులు లేఖ పంపారు. అంతేకాక ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలు చిన్ననీటిపారుదల చెరువుల హక్కులను అతిక్రమించడమేనని స్పష్టంచేశారు. అయినా చెరువు శిఖంతో పాటు ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూమిలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదన్నది నిబంధన. ఆ భూమిని కన్వర్షన్ సైతం చేయకూడదు. వనరుల సమీపంలో నిర్మిస్తే ఎప్పటికైనా ప్రమాదమే. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వీటిని మొదటి నుంచే నిలువరించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించారు. చివరకు చెరువు మూసుకుపోయే స్థితి వచ్చింది.

శిఖంలో నిర్మాణాలు చట్ట విరుద్ధం..

వాస్తవానికి చెరువు శిఖం భూములను కేవలం తాత్కాలికంగా సాగుకు మాత్రమే వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. తాత్కాలిక సాగుకు రెవెన్యూ అధికారులు పేదలకు 'ఏక్‌సాల్' (ఒక ఏడాది) పట్టాలు జారీ చేస్తారు. ఆ భూమిలో సాగు చేసి, పండిన పంటను అనుభవించవచ్చే తప్ప శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదు. అయితే ఈ ఏక్‌సాల్ పట్టాను ఆధారం చేసుకొని స్థిరాస్తి వ్యాపారులు రైతుల వద్ద భూములు కొనుగోలు చేసేసి వ్యాపారం చేస్తున్నారు. ఇది చట్ట విరుద్ధం. వారం రోజులుగా కొండపోచమ్మ చెరువును ఆనుకొని జరుగుతున్న పనులపై గ్రామస్థులు ఆందోళన చేయడంతో నీటిపారుదలశాఖ ఈఈ రవీందర్‌రెడ్డి, డీఈఈ స్వామిదాసు, తహసీల్దారు అరుణలు విచారించారు. ఇక్కడ ఎలాంటి పనులు చేయకుండా చూసుకోవాలని వీఆర్వోలకు సూచించారు. కొండపోచమ్మ చెరువు, చేర్యాల పట్టణాన్ని ఆనుకొని ఉన్న కుడి చెరువులను పరిరక్షించడానికి భారీనీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకంగా అధికారులకు బాధ్యతలు అప్పగించి, సమస్యను పరిష్కరించాలి.


చేర్యాల కుడి చెరువు

సర్వే చేసి చర్యలు తీసుకుంటాం

స్వామిదాసు, డీఈఈ, నీటిపారుదల శాఖ

నేను ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. మండలంలోని అన్ని చెరువుల వివరాలు తెలుసుకున్నాక, సమస్యాత్మకంగా ఉన్న వాటిని సర్వే చేయిస్తాం. ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తాం. వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

'భూముల కొనుగోలుకు రూ.19 కోట్లు'

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒకేచోట ఆరు ఎకరాలకు పైగా ఎన్ని ఎకరాల భూమి ఉన్నా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి దళితులకు ఇవ్వనున్నట్లు ఈడీ దేవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 270 ఎకరాల భూమిని రూ.19 కోట్లతో కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో భూమి కలిగి ఉన్న పట్టాదారులు, భూములు విక్రయించాలనే ఆసక్తి ఉన్న వారు తమ సమ్మతిని తెలుపుతూ పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను తహసీల్దార్ కార్యాలయం లేదా కలెక్టరేట్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. సదరు భూములను పరిశీలించి కొనుగోలు చేస్తామని వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరాకు మార్కెట్ ధరను బట్టి రూ.2 నుంచి రూ.7 లక్షల వరకు చెల్లించనున్నట్లు చెప్పారు. పట్టాదారులకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. భూములు అమ్మే పట్టాదారులు వెంటనే సంబంధిత అధికారులను లేదా iplds.cgg.gov.in లో నేరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 98499-05994 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మెదక్ అభివృద్ధికి కృషి

ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు ● 40 మంది రక్తదానం

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులు.. తెరాస నాయకులు, కార్యకర్తల సందడి.. అధికారుల అభినందనలు... అభిమానుల కోలాహలం మధ్య ఉప సభాపతి, మెదక్ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డి తన జన్మదిన వేడుకలను శనివారం మెదక్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఆమెకు పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, ఉపాధ్యక్షులు రాగి అశోక్, ఏఎంసీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావణ్యరెడ్డి, కౌన్సిలర్లు స్వాగతం పలికారు. అక్కడ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె సందర్శించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా పురపాలిక అధ్యక్షులు, నాయకులు ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి దంపతులకు గజమాల వేసి సన్మానించారు. అనంతరం భారీ కేక్‌ను ఉప సభాపతి కట్ చేశారు. కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, ఆయా సంఘాల బాధ్యులు ఆమెకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తెరాస రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, పురపాలిక అధ్యక్షుడితో పాటు మరో 40 మంది రక్తదానం చేశారు. అనంతరం ఆటోనగర్‌లోని వాసు మోటార్స్, మార్కెట్ కమిటీ కార్యాలయం, పాత బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం, జిల్లా గ్రంథాలయం, రాందాస్ చౌరస్తా వద్ద మేరుసంఘం, రాందాస్ చౌరస్తా వద్ద కౌన్సిలర్ వెంకటరమణ, మున్నూరు కాపు సంఘం, మూడో వార్డులో జ్యోతి అంబేడ్కర్ భవనం, నాలుగో వార్డులో ముదిరాజ్ సంఘం భవనం, డాన్ బాస్కో పాఠశాల, ఆర్టీసీ బస్ డిపో వద్ద, చంద్ర భవన్, బావార్చి హోటళ్ల వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఉప సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కేక్ కట్ చేయగా, ఆయా సంఘాల బాధ్యులు ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. ఆయా చోట్ల పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముజీబ్ ఏర్పాటు చేసిన వేదిక వద్ద చిన్నారులు ఉప సభాపతికి గులాబీపూలు అందజేసి అభినందనలు తెలిపారు. రాందాస్ చౌరస్తా వద్ద హ్యాపీ బర్త్‌డే పద్మక్క పేరిట 21 కేకులు ఏర్పాటు చేశారు.


మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఉప సభాపతి


క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం

దుస్తుల పంపిణీ

ఉప సభాపతి జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె 12 మందికి దుస్తులు పంపిణీ చేశారు. చంద్ర భవన్ హోటల్ వద్ద పురపాలిక ఉపాధ్యక్షులు అశోక్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 50 మంది పేద మహిళలకు పద్మా దేవేందర్‌రెడ్డి చీరలు అందజేశారు.

జేసీ, ఎస్పీ శుభాకాంక్షలు..

జిల్లా సంయుక్త పాలనాధికారి నగేశ్, డీఆర్వో రాములు, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు నగేశ్, వెంకటేశ్వర్లు ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకలకు వారు హాజరై పుష్పగుచ్ఛం అందజేశారు. బిషప్ బంగ్లాలో ఎస్పీ చందనాదీప్తి, మెదక్ సీఎస్ఐ డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ డా.సాల్మన్‌రాజ్ ఉప సభాపతికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సభాపతి కేక్ కట్ చేశారు. అనంతరం బిషప్ ప్రార్థన నిర్వహించి ఆమెను ఆశీర్వదించారు.

మెదక్

పశువులకు టీకాలు వేయించాలి

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే; పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశు వైద్యాధికారి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కోంటూర్, ఖాజిపల్లి గ్రామాల్లో ఆయన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు గ్రామాల్లో మొత్తం 376 పశువులకు టీకాలు వేశారిన ఈ నెల 13 వరకు మెదక్ మండలంలోని అన్ని గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఉమ, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

ఫ్లెక్సీ ఏర్పాటు: వెయ్యి జరిమానా

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ఆటోనగర్‌లో ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన తెరాస నాయకులు ధన్‌రాజ్‌కు బల్దియా అధికారులు జరిమానా విధించారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినందుకు అతనికి రూ.వెయ్యి జరిమానా విధించినట్లు మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ సాజిత్ తెలిపారు.

అసంపూర్తి భవనాలు..

తడిసి మోపెడవుతున్న అంచనా వ్యయం

అధికారుల ఉదాసీనత, గుత్తేదారుల లాభాపేక్ష ● ఫలితం.. ఖజానాపై అదనపు భారం

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

అభివృద్ధి పథకాల్లో భాగంగా ప్రభుత్వం నిర్మిస్తున్న పలు శాఖల భవనాలు, ఇతర పనులు అసంపూర్తిగా నిలిచి పోతున్నాయి. ఫలితంగా అంచనా వ్యయం తడిసి మోపెడవుతోంది. అధికారుల ఉదాసీనత, గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయకపోవడంతో అసంపూర్తిగా నిలిచి అలంకార ప్రాయమవుతున్నాయి. అనంతరం నిధుల కొరత పేరిట ఏళ్లు గడచినా ముందుకు సాగడం లేదు. ఫలితంగా ఇటు కార్యాలయాల అధికారులు, సిబ్బంది, ప్రజలు అవస్థలు పడక తప్పడం లేదు. నిర్మాణ సమయంలో పర్యవేక్షణాధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే భవనాలు పూర్తయి వినియోగంలోకి వచ్చేవి. ప్రభుత్వ ఖజానాకు అదనపు భారం తప్పేదని పలువురు భావిస్తున్నారు. మరో వైపు ఇటీవల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు రూ.కోట్లాది నిధులు మంజూరు అయినా పనులు చేపట్టలేదు. పలు నిర్మాణాలకు నిధులు కేటాయించినా నేటికీ పనులకు శ్రీకారం చుట్టని దుస్థితి అధికారుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. గతంలో చేపట్టిన అసంపూర్తి భవనాలు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఈ అంశంపై 'న్యూస్‌టుడే' కథనం.

కాలం కరుగుతున్నా ముందుకు సాగని పనులు

మండల కేంద్రంతోపాటు పలుగ్రామాల్లో ప్రభుత్వ పథకాల భవనాల నిర్మాణ విషయంలో కాలం కరిగిపోతున్నా పనులు ముందుకు సాగడం లేదు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం పక్కన ఏడేళ్ల క్రితం ప్రభుత్వ కార్యాలయ అధికారులు, సిబ్బంది, మండల మహిళా సంఘాల సభ్యుల సమావేశాల నిర్వహణకు భవన నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు. నిధుల కొరత కారణంగా విశాలమైన భవనం నేటికీ పూర్తికాలేదు. ఫలితంగా అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడక తప్పడం లేదు. భవనం పైకప్పు, గోడలు నిర్మించారు. మిగిలిన పనులు ఏవీ పూర్తికాలేదు. గుత్తేదారు పనులు పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నా అవసరమైన నిధులు కేటాయించక పోవడంతో నిర్మాణం వృథాగా మారింది.


అర్ధంతరంగా ఆగిన చందాపూర్ పంచాయతీ భవనం


8 ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ సమావేశాల భవనం

అదే దారిలో.. ఇతర శాఖల భవనాలు

● ఎంపీడీవో కార్యాలయంలో అరకొర సౌకర్యాల మధ్య విధులు నిర్వహించిన గృహ నిర్మాణ శాఖ కార్యాలయం కోసం నిర్మాణం చేపట్టిన భవనం, రెండు సంవత్సరాలు గడిచినా పూర్తి


2 ఏళ్లుగా అలంకార ప్రాయంగా గృహ నిర్మాణ కార్యాలయ భవనం

కాలేదు. ఆ శాఖ సిబ్బందిని ప్రస్తుతం నీటిపారుదల శాఖలో విలీనం చేయడంతో పట్టించుకునే వారు లేరు.

● ఖాజాపూర్ గిరిజన తండాలో 8 ఏళ్ల క్రితం ఎంపీ నిధులతో చేపట్టిన సామాజిక భవనానికి పైకప్పు నిర్మించి వదిలేశారు.

● చందాపూర్‌లో ఆరేళ్ల క్రితం రూ.10 లక్షలతో చేపట్టిన పంచాయతీ భవనానికి పైకప్పు నిర్మించి వదిలేశారు. ప్రస్తుతం దీనికి మరో రూ.3 లక్షలు కేటాయించినా పనులు జాడ కానరావడం లేదు.

● ధరిపల్లిలో అంగన్‌వాడీ భవన నిర్మాణం చేపట్టి ఎనిమిది ఏళ్లు అవుతున్నా పైకప్పు మాత్రమే పూర్తయింది.

కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొనసాగిస్తున్నారు.

● అంబాజిపేటలో రూ.5 లక్షలతో ఎస్టీ సామాజిక భవన నిర్మాణ పనులను ఏడాది క్రితం అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు గుత్తేదారుగా అవతారమెత్తి పనులు చేపట్టారు. పనులను అర్ధంతరంగా వదిలేశారు.

● కామారంలో మహిళా సామాజిక భవన నిర్మాణం తీరు నత్తకు నడక నేర్పుతోంది.

● పలు గ్రామాల్లో మరో ఆరుకు పైగా సామాజిక భవన నిర్మాణాలకు తాజాగా నిధులు మంజూరు చేసినా ఏ ఒక్క పనులు ప్రారంభించలేదు.

● మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు రూ.8 లక్షల చొప్పున నిధులు మంజూరు అవగా ఏడాది గడుస్తున్నా పనులు చేపట్టనే లేదు.

● మండలంలోని కొర్విపల్లి, చందాపూర్, మిర్జాపల్లి చిన్న శంకరంపేట తదితర గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మించడానికి రూ.13 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, ఏడాది గడుస్తున్నా ఎక్కడా పనులు చేపట్ట లేదు.

● సూరారంలో యోగా భవనం నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు సుబ్బిరామిరెడ్డి రూ.25 లక్షల నిధులు కేటాయించగా పనులు చేపట్టక పోవడంతో నిధులు మురిగిపోతున్నాయి.

● పలు గ్రామాల్లో మత్స్య కార్మిక భవనాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించక పోవడంపై మత్స్యకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తి చేయించడానికి చర్యలు తీసుకుంటాం

- బాల, ఎంపీడీవో, చిన్నశంకరంపేట

నిధుల కొతరతో నిలిచిన నిర్మాణాలు పూర్తి చేయించడానికి అందుకు అవసరమైన నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం. ఇటీవల నిధులు మంజూరు అయి, పనులు చేపట్టని వాటిని చేపట్టడానికి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశమై సత్వర చర్యలు తీసుకుంటాం.


ఏడేళ్లుగా పనులు సాగని ఖాజాపూర్ గిరిజన సామాజిక భవనం

బాధిత మహిళకు సాయం


బాధితురాలికి బియ్యం ఇస్తున్న బాలకృష్ణ

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట: ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమై నిరాశ్రయురాలైన బాధితురాలికి మెదక్ పట్టణానికి చెందిన ద్వారక ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు మ్యాడం బాలకృష్ణ శనివారం అర క్వింటాలు బియ్యం అందజేశారు. చిన్నశంకరంపేట మండలం తుర్కల మాందాపూర్ గ్రామానికి చెందిన పుట్టి యాదమ్మకు చెందిన పూరిల్లు నిప్పంటుకుని శుక్రవారం కాలిపోయిన విషయం తెలిందే. శనివారం 'ఈనాడు' ప్రచురితమైన కథనాన్ని చూసిన ఆయన, అర క్వింటాలు బియ్యంతో తుర్కల మాందాపూర్ గ్రామానికి చేరుకుని బాధితురాలు యాదమ్మకు అందించారు. ఆయన వెంట సర్పంచి సిద్దాగౌడ్, సంస్థ ప్రతినిధులు సాయిరాం, సల్మాన్, బాబు, గ్రామస్థులు ఉన్నారు.

ఘనంగా యుకో బ్యాంకు 75వ వార్షికోత్సవం


వార్షికోత్సవంలో ఉద్యోగులు

పాపన్నపేట, న్యూస్‌టుడే: పాపన్నపేట మండల పరిధి పోడ్చన్‌పల్లిలో యుకో బ్యాంకు 75వ వార్షికోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. బ్యాంకు అందిస్తున్న సేవలను బ్యాంకు మేనేజర్ సుబ్బారావు వినియోగదారులకు వివరించారు. సిబ్బంది, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకిసేవ

కౌడిపల్లి: శ్రీభగవాన్ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలో పల్లకిసేవ నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయంలో సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లకిలో స్వామివారిని గ్రామంలో పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమాన్ ఆలయం వద్ద భగవాన్‌శ్రీ సత్యసాయి భజన మండలి ఆవిర్భావం జరిగింది.

గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

నర్సాపూర్: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సొసైటీ పరిధిలోని ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్ష నోటిఫికేషన్ విడుదల అయ్యిందని ఆ సొసైటీకి చెందిన స్థానిక కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సొసైటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్-4, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్-2, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్-1 కళాశాలలను నిర్వహిస్తుందన్నారు. ఈ కళాశాలల్లో ఇంటర్‌తో పాటు ఐఐటీకోసం కేంద్రాలు ఉంటాయన్నారు. వందశాతం ప్రవేశాలు గిరిజన విద్యార్థులకేనన్నారు. 2018 మార్చిలో పదోతరగతి పరీక్షలు రాసే వారు ప్రవేశపరీక్ష రాసేందుకు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

అయిత ధర్మదీక్ష విజయవంతానికి వినతి

రామాయంపేట, న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దు కోరుతూ నేడు గజ్వేల్‌లో నిర్వహించనున్న అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యాదవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నవీన్ రత్నాకర్, బాధ్యులు శేఖర్, శ్రీకాంత్‌లు కోరారు. శనివారం రామాయంపేట, నిజాంపేట మండలాల్లోని పాఠశాలల్లో ధర్మ దీక్ష విజయవంతం చేయాలని కోరుతూ ఉపాధ్యాయులను కలిసి ప్రచారం చేశారు.


పాఠశాలలో ప్రచారం చేస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు

విలువైన భవనం.. వినియోగంలో అలక్ష్యం

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: చిన్నశంకరంపేటలోని గాంధీనగర్‌లో రూ.4.30 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనం నిరుపయోగంగా మారింది. దీన్ని ఆర్‌ఎంఎస్‌ఏ కింద నిర్మించి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్నా నేటికీ వినియోగంలోకి రాకపోవడం విశేషం. ప్రస్తుతం ఆ పథకం కూడా రద్దయింది. నాలుగేళ్లుగా ప్రజా ధనాన్ని వృథాగా వదిలేశారని పట్టణ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన పాఠశాల గాంధీ నగర్ కాలనీలో నివాస గృహాల మధ్య, ఇరుకు గదుల్లో కొనసాగిస్తున్నారు. చిన్నారులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు లేరు. అక్కడ తాగునీరు, శౌచాలయాలు, మూత్రశాలల సౌకర్యం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని సౌకర్యాలున్న నూతన భవనం నిరుపయోగంగా వదిలేశారని వాపోతున్నారు. పాఠశాల వద్ద తవ్వించిన బోరు బావి నీటిని ప్రస్తుతం కాలనీ ప్రజలు వాడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనంలోకి పాఠశాలను మార్చి సమస్య పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. భవన నిర్మాణానికి సంబంధించి తనకు కొంత బిల్లు రావాల్సి ఉందని, అయినా చిన్నారుల కోసం భవనాన్ని సంబంధిత శాఖకు అప్పగించానని గుత్తేదారు చెబుతున్నారు.



వృథాగా గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల భవనం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మెదక్ పట్టణంలో ఆదివారం విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ సత్యనారాయణ తెలిపారు. స్థానికంగా ఉన్న 132 కేవీ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని సూచించారు.

మెదక్

నూతన ఆహార పట్టిక అమలు

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సూచనలకనుగుణంగా రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ఆహార పట్టికలో మార్పులు చేసిందని మక్తభూపతిపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ తెలిపారు. ఆ మేరకు శనివారం విద్యార్థులకు వెజ్ బిర్యానీ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎంసీ ఛైర్మన్ రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రాజకీయ జన్మనిచ్చిన కేసీఆర్

జన్మదిన వేడుకల్లో ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి



క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పద్మా దేవేందర్‌రెడ్డి



చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు తనకు జన్మనిచ్చి పెంచి పెద్దచేయగా, ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ జన్మనిచ్చి ప్రోత్సహించారని, అందుకే ప్రజలు ఆదరిస్తున్నారని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నశంకరంపేటలోని అనంత పద్మనాభ స్వామి గుట్టపై రామాయంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంగ నరేందర్, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పట్లూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. అంతకుముందు చేగుంట నుంచి పద్మనాభ గుట్ట వరకు తెరాస శ్రేణులు భారీ ద్విచక్ర వాహనా ప్రదర్శన నిర్వహించాయి. స్థానిక ప్రగతి పాఠశాల విద్యార్థులు, గుట్టపై ఆశ్రమ పీఠాధిపతి జ్ఞానానంద జ్ఞానేశ్వర్ మహారాజ్ ఉప సభాపతికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. గుట్టపైన విఘ్నేశ్వరుడు, అనంత పద్మనాభ స్వామి ఆలయాల్లో పద్మ ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ సర్పంచి కుమార్ గౌడ్, అయ్యప్ప మాలధారులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుట్టకింద ఏఎంసీ ఛైర్మన్ నరేందర్ ఏర్పాటు చేసిన కేక్ కోశారు. పేద మహిళలకు దుప్పట్లు పంచిపెట్టారు. అనంతరం కార్యకర్తల ద్విచక్ర వాహన ప్రదర్శనతో మెదక్‌కు తరలి వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కృపావతి, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, తహసీల్దారు సహదేవ్, రామాయంపేట సీఐ వెంకటరెడ్డి, ఎస్సై ప్రకాష్ గౌడ్, గొర్రెల కాపరుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పూలపల్లి యాదగిరి, పలువురు పార్టీ నాయకులు పద్మా దేవేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఖాజాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తెరాస నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నశంకరంపేటలో వేడుకలు నిర్వహించిన అనంతరం ఇక్కడ కార్యక్రమాలు చేపట్టారు. కేకు కోసి అందరికీ పంచిపెట్టారు.

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: ఉప సభాపతి జన్మదిన వేడుకలను హవేలి ఘనపూర్‌లో ఘనంగా నిర్వహించారు. మెదక్ నుంచి హవేలి ఘనపూర్ వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించిన స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచి, తెరాస నాయకులు ఆమెకు గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేకు కోసి అందరికీ పంచారు. సర్పంచి సునీత, తెరాస మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

రామాయంపేట, న్యూస్‌టుడే: ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి జన్మదినం నేపథ్యంలో శనివారం నిజాంపేట, రామాయంపేట మండలాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో నందిగామ సర్పంచి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి, పలువురు తెరాస నాయకులు ఉన్నారు. రామాయంపేట స్నేహబంధు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డి.ధర్మారంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మెడి సిటీ ఆస్పత్రి వైద్యులు 200 మందికి వైద్య సేవలు అందించారు. అక్కన్నపేటలో తెరాస నాయకులు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెరాసవి నాయకుడు రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.

రామాయంపేట, న్యూస్‌టుడే: తెలంగాణ సాధనతో తన జన్మ సార్థకమయిందని ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకుని రామాయంపేట అయ్యప్ప ఆలయంలో ఆమె శనివారం సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు ఉప సభాపతి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వైస్ ఎంపీపీ జితేందర్ గౌడ్ ఉప సభాపతి దంపతులను గజమాలతో సత్కరించారు. కేకు కోసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. జాతీయ రహదారికి సమీపంలో ఆలయం ఉండటంతో ఎంతో ప్రాశస్త్యం లభించిందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నిర్మాణంలో ఉన్న భోజనశాలను ప్రారంభించి పూర్తి చేసేందుకు రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి అనంతరం భోజనశాలలో భోజనం చేశారు. ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, సర్పంచి ప్రభావతి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అందె కొండల్‌రెడ్డి, నాయకులు పుట్టి యాదగిరి, సరాఫ్ యాదగిరి, సంపత్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రామకిష్టయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తెరాస నాయకులు ఉన్నారు.



వనదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు

పాపన్నపేట, న్యూస్‌టుడే: జన్మదినం సందర్భంగా శనివారం ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి ఏడుపాయల వనదుర్గ ఆలయంలో దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చన, అభిషేకం అనంతరం పాలకమండలి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాపన్నపేట ఎంపీపీ పవిత్ర ఆధ్వర్యంలోనూ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

పాటల సీడీ ఆవిష్కరణ...

ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అందె కొండల్‌రెడ్డి సహకారంతో కళాకారుడు వల్లపు స్వామి రూపొందించిన పాటల సీడీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు పలువురు ఆమెకు బహుమతులు అందజేశారు.

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పలువురు అధికారులు పాల్గొన్నారు. నీటి పారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఈఈలు ఏసయ్య, వెంకటేశ్వర్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పరశురాం నాయక్, జిల్లా సంక్షేమాధికారి జ్యోతి పద్మ, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంరావు, నరేందర్, టీఎంయూ రీజియన్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తెరాస నాయకులు, కార్యకర్తలు ఉప సభాపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాందాస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రా గౌడ్, మెదక్, శివ్వంపేట, వెల్దుర్తి ఎంపీపీలు లక్ష్మి, హరికృష్ణ, సునీత, మెదక్ వైస్ ఎంపీపీ లలిత, కౌన్సిలర్లు జెల్ల గాయత్రి, సులోచన, విజయలక్ష్మి, ఏ.గాయత్రి, యశోద, లక్ష్మి, రాధ, చంద్రకళ, మల్లేశం, నర్సింలు, అనిల్‌కుమార్, శ్రీనివాస్, సలాం, మధుసూదన్, రబిన్ దివాకర్, పాపన్నపేట జడ్పీటీసీ సభ్యురాలు స్వప్న, కో-ఆప్షన్ సభ్యులు గంగాధర్, సాదిక్, తెరాస నాయకులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో బైక్ ర్యాలీ



డి.ధర్మారం గ్రామంలో వైద్య శిబిరం



రామాయంపేటలో పాటల సీడీని ఆవిష్కరిస్తున్న పద్మ దంపతులు



హవేలి ఘనపూర్‌లో స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

స్పందనకు వందనం

వాల్వ్ ఏర్పాటుతో నీటి వృథాకు అడ్డుకట్ట

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: వృథాను నివారించరూ శీర్షికన జనవరి 5న ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల కేంద్రం హవేలి ఘనపూర్ పంచాయతీ పరిధి చౌట్లపల్లి గ్రామానికి నీటిని సరఫరా చేసే బోరు వద్ద నీరు వృథాగా పోతున్న వైనాన్ని గ్రామానికి చెందిన ఆంజనేయులు చిత్ర సహితంగా న్యూస్‌టుడే 'వాట్సాప్'కు నివేదించారు. చిత్రంతో సహా సమస్యను ప్రచురించగా పంచాయతీ కార్యదర్శి యాదగిరి స్పందించి కొత్త వాల్వ్‌ను ఏర్పాటు చేసి నీటి వృథాను నివారించారు.



చౌట్లపల్లిలో బోరు పైపులైన్‌కు ఏర్పాటు చేసిన వాల్వ్

హామీల అమలుకు కాంగ్రెస్ డిమాండ్

రామాయంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం నిజాంపేట మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలన తీరుపై ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేశారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ఇంటికో ఉద్యోగమని చెప్పి మండలానికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. మైనార్టీ రిజర్వేషన్లు, రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ ఊసేలేదన్నారు. ఎన్నికల ప్రణాళికలో లేని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలకు కోట్లు కేటాయించి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ సంక్షేమానికి నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు ఊహించని విధంగా మద్దతు ధర పెంచుతామని చెప్పి చేయలేదన్నారు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని ప్రకటించి మాట తప్పిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అమరసేనారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోశయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ అహ్మద్, శివ, రమేష్, విఠల్ తదితరులు ఉన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న శశిధర్‌రెడ్డి

వివేకానంద జయంతి సందర్భంగా పోటీలు

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9న మెదక్ జీకేఆర్ గార్డెన్స్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవి, మత్స్యేంద్రనాథ్ తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు వివేకానంద జీవితం-దేశభక్తి అనే అంశంపై వ్యాసరచన, దేశభక్తి గీతాలు, పాటల పోటీలు నిర్వహిస్తున్నామని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో అవకతవకలు

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల్లో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మల్లేశం ఆరోపించారు. శనివారం ఆయన హవేలి ఘనపూర్‌లో నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టడం లేదని, అవసరం మేరకు సిమెంటును వినియోగించడం లేదన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుని నాణ్యత లోపాన్ని నివారించాలని అధికారులను కోరారు. ఆయన వెంట నాయకులు అశోక్, రాజు తదితరులు ఉన్నారు.

కుట్టు శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహిళా శిశుసంక్షేమ శాఖ, ఏఆర్ ఎడ్యుకేషనల్ సంయుక్తంగా నిర్వహించనున్న ఉచిత కుట్టు శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెదక్ సీడీపీవో స్వరూప తెలిపారు. స్థానిక తారకరామ నగర్‌లోని సామాజిక భవనంలో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని సీడీపీవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

CLASSIFIEDS

EDUCATION

B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed, B.P.Ed (Direct Exams March 2018) L.B.nagar Hyd/ M.nagar Geetha Acadamy Cell: 8106712628, 9441016103, 9701420421

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY, స్కైవే, ఓపెన్ వ్యాలీ, Hyd ఆశోక్ ✆ 95159 79010.

JOBS

A Leading MNC (USA ESTD.) is Looking for Marketing Executives (M/F) and Team Leaders (100 Positions) Recruitment All Over AP & Telangana (All Districts) Qly: PG, UG and Sal: 10K - 15K (Fixed Salary + Excellent Incentives) Contact us at: hr@avadoha.com ✆ 9100666352

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500



AGRIBUSINESS

2 Years old Pure Murraiah 7 Male Buffaloes for Sale Contact : 9666923332/ 9666966686

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

POULTRY

నిన్నటి రోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ధరలు రూ॥ 398/- బ్రాయిలర్ ధర రూ॥ 4.60 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 52/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.



AUTOMOTIVE

ఖమ్మం, సత్యం ఇంజనీరింగ్ కంపెనీ నందు ఫ్లైయాష్ (బ్రిక్స్) కొరకు పాన్ మిక్సర్, హైడ్రాలిక్ మిషన్స్ మరియు ఇటుకలు కొరకు సంప్ర॥ 9000064433, 9000074433

VEHICLES FOR SALE

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to pra-birbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000

VEHICLES WANTED

Wanted Cars for Lease, with Agreement. Monthly Mini: 20,000, Sedan: 25,000, Suv: 27,500. Cont: Varma Travels, Miyapur, Ameenpur ✆ 7780414158, 9642254258

లాంగ్ చాసిస్ (32 అడుగుల బాడీ) గల 10 టైర్ల లారీలు కావలెను. ✆ 99669 37369, 93921 21613.



BUSINESS SERVICES

WANTED DEALERS / AGENTS

Distributors Wanted for Patanjali Products. Respond with Valid Drug License to chak.gadde@otify.in ✆ 040-33462433/ 9294005679.

Wanted Distributors: ప్రముఖ కూల్(డ్రింక్స్) పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353/ 9849777717.

మనీ ట్రాన్స్‌ఫర్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను: ఏరియావైజ్‌గా ఇంజన్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్స్ కావాలి. తక్కువ పెట్టుబడి పెట్టండి అధిక సంపాదన పొందండి. 7396224828, 8688608517

BUSINESS OFFER

We Require Investors to Extend the Newly Created Multi Vendor (Shop owner) Sites of impfo-cus.com ✆ 7331153350.

Lotusfast Pvt. Ltd. is recruiting Dist. Franchisees to deliver online E-Commerce Products. Interested candidate can contact us. www.lotusfast.store (o) 90300 03900 & Hyd. Region Z.M. Rajesh. 75695 89469.

Are You a B.Com/ M.Com/ MBA Graduate, Want to Earn 50,000+ PM by starting an Accounts Institute in your Area. ✆ 7095888895.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువుల తయారుచేయు మిషనరీ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయుటకు స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

హైదరాబాద్‌లో తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. ✆ 94914 57236, 94918 55236.




BUILDING & CONSTRUCTION

Avail 30 Yrs. Expert's Advice In Construction, Elevations, Interiors & Vastu. Ask Doubts Free. ✆ 9000933140

BOREWELLS

భూగర్భ జలాన్వేషణలకై 40 సం॥ల అనుభవం గల Ph.D జియాలజిస్టును సంప్రదించండి. Ph: 9866137044 లేక 9347177958



BEAUTY / PERSONAL CARE

Natures Beauty Salon Golden Offer. Training for Haircuts with Certificate. Fees: Rs. 1000/- (One Thousand Only) at 1. ECIL, Moulali Road 2. Lalbazar, Nagamma Temple 3. Nizampet 4. Yapral Wanted Beauticians. Accomidation Free ✆ 9182691998



EDUCATION

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

కేంద్రప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు 2/3/6 నెలల్లో నేర్చుకుంటూ, ఉద్యోగం 10th - డిగ్రీ (పాస్/ ఫెయిల్) ✆ 8179389986

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

SCHOOLS & COLLEGES

Join In Degree PG In BBA Bcom MBA Mcom Ct Millennium Business School. ✆ 9603937005

DISTANCE EDUCATION

Exams in March 10th, 10th, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, B.Tech(All), M.Tech, MBA, M.Phill, Ph.d పూర్తి for details. Cont:- 9959068816, 9494622053, WGL.



FINANCIAL SERVICES

SHARES

Lowest Brokerage in NSE/MCX: Yearly 6000 Brokerage లేదా 20 per trade. 10 days Trading classes. Ramu 720 720 4400.

FINANCIAL PLANNER


CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com



HEALTH CARE

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసుల పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషధం నరాలకు శక్తి కలిగించి దృఢత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200



INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.



REAL ESTATE

HOUSE FOR SALE

జహీరాబాద్ రంజోల్ వద్ద DTCP లే అవుట్‌లో Indp హౌజ్ & Open Plots అమ్మకానికి కలవు. ✆ 7799441131/ 8074201366

LAND FOR SALE

1Acr land @ Vizag near by Atchutapuram Coastal Corridor Kondakarla Aava (Tourism spot) & Baba Atomic Research Centre (BARC). ✆ 9666530999.

1 ఎకరా ల్యాండ్ ఫర్ సేల్ కొత్తూరులో, 2nd బిట్ (ఫ్రం జహీరాబాద్ బీదర్ హైవే, షుగర్ ఫ్యాక్టరీ ముందు, నియర్ రామాలయం. కాంటాక్ట్: ✆ 9177955494.

పటాన్‌చెరు 1600గజాల ఇండస్ట్రియల్ స్థలము అమ్మకమునకు కలదు. అగర్వాల్ రబ్బర్ ఇండస్ట్రీస్ దగ్గరలో సంప్ర: ✆ 9704405067 / 9704405078

PLOT FOR SALE

Owner Plots: 665(Yds) Agriculture Land @ 35L in Muthangi, 200(Yds) Plot @ 9(L) Nr. Kandi, 200Y @ 5 L, in Vangapally, yadigirigutta ✆ 9966246778

Nr. Isnapur Gated Community, 133 & 177 Sq.Yds, Plots East & West Facings. ✆ 7680882278/ 9866199511

HMDAApproved Residential Plots Rameshwarambanda Patancheruvu NIR ORR Cont 9963638569, 8309060384

Approved Plots at HYD, Near BDL, Sankarapalli 120 Feet Highway Facing @ 1799/- Per Sq.Yd with 40 Feet Blacktop Roads. Venugopal CEO, Diamond Home Projects. ✆ 98481 94304.

HMDA Plots Muthangi Villas Tukkuguda, Isnapur, Indresham 150 to 200 Sqyds Bank Loans M/s Sandstone Infra India (P) Ltd. ✆ 9866316499

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అయిమెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

బెంగళూరు హైవే షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటీలో అన్ని Dev తో 147, 193 గజ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో వర్గల్ రోడ్డులో సంతోషిమాత టెంపుల్ దగ్గరలో ఉత్తరం ఫేసింగ్ 400 గజాల ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98492 10517.

నూతన రాజధాని దగ్గరలో మంగళగిరి హైవే నూతన సాఫ్ట్‌వేర్ కంపెనీ, 11 అంతస్తుల హైరేజ్ అపార్ట్‌మెంట్ మధ్య తూర్పు ఫేసింగ్ గల 2018 చ॥గ॥ స్థలం అమ్మకం లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. ✆ 99899 99057

సిద్దిపేట జిల్లాలో మెదక్ రోడ్ ఎల్లంకి కాలేజ్ దగ్గర 260 గజముల ఓపెన్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం॥ 9948327558

తూప్రాన్‌దగ్గర 1000 గజాల ఫాం ప్లాటు అమ్మబడును. & అమ్మటానికి బ్రోకర్లు / ఏజెంట్లు కావలెను. Ph: 9542345847

WANTED

10 నుండి 20 ఎకరాల భూమి కావలెను. హైదరాబాద్ నుండి 80 కి.మీ. పరిధిలో 2 నుండి 2.5 లక్షల వరకు అమ్మదలచిన వారు సం/- 8639022385/ 9177834970.

HYD City నుండి NZB, కరీంనగర్, వరంగల్ Highwayలో 4000 నుండి 10000 Sq. Feet Slab మరియు Ground ఫ్లోర్ ఉన్న Building Rentకు కావలెను. Ch.Satish Rao, 98494 66661.

5 ఎకరముల వ్యవసాయభూమి నీటి వసతి కలిగి, బోరు కనెక్షన్‌తో సరైన దారివున్న సికింద్రాబాద్ స్టేషన్ నుండి 70కి॥మీ లోపల ఎకరానికి 4నుండి 5లక్షల వరకు క్లియర్ టైటిల్ తో గల భూమి & శంకర్‌పల్లిలో 2ఎకరాల భూమి కావలెను. ✆ 9989990452.

LEASE / SALE

Required SG Iron Casting Unit with Induction Furnace, Sand Plant for Lease or Sale Around Hyderabad - 7036759320



JOBS

Wanted Receptionist (F) & Sales Executives for Acer Motors, Maruti in Pragnapur. Attractive Salary Contact: Ph: 9100011859.

Reqd. Technicians+ 4 Months Experience. ITI/ Diploma Electronics. Fluent in English/ Hindi/ Telugu with Good PCB soldering skill, Salary @ Rs. 8000/- pm. Contact: M: 9177005272, info@embonics.com.

Urgently Req.Highly lExp Trainers & Office lStafffor Satya Technical Institute, Hyderabad 1) Welder 2) Auto CAD 3) Soft Skills 4) Front Office Manager & Tele Callers (F) 5) PR & Business Development Manager. Exp: 5-7 yrs., Salary negotiable. 82477 17684, 91770 95149.

Need Lady Telecallers for Jr. College at Suchitra Exp. - 2 Years Criteria- Strong Communication Skils. Ph: 9127767757

Wanted Accountant(F), Receptionist(F), Data Entry Operators(F), Team Leaders, HR. Salary: 8k to 15k ✆ 9515258459, 7331129469

Wanted Sales Executives. Those are having exp in Coconut Oils for Entire District. Ph: 7997083317 jumappansm@gmail.com

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

Hyd లో 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం:12,000. రూం+మీల్స్ ఫ్రీ. డైరెక్ట్‌జాబ్. Age: 18-28. Cont: 9581678034/ 9912074715.

SVSS Groupలో సిద్దిపేట మరియు తూప్రాన్ పరిసరాల వారికి గొప్ప ఉద్యోగ అవకాశాలు సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అర్జెంట్‌గా కావలెను. సంప్ర॥ స్వామి, 93921 43108, 99088 13537.

Readers కంపెనీలో జాబ్ కోసం అవకాశం ఉంది. విద్యార్హత: SSC, Inter, ITI, Diploma, Degree. వయస్సు 18 to 26. సంపాదన - 8000 to 13500. ఉచిత ట్రైనింగ్ వసతి ఇవ్వబడును. కృష్ణ - 9030225252.

ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ మెడ్చల్ భువనగిరిలలో HMDA లేఅవుట్ మార్కెటింగ్ చేయుటకు యువతీ/ యువకులు, ఇన్సూరెన్సు ఏజెంట్స్ కా॥ ✆ 9010767052

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

SS గ్రూప్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, B.Sc కెమిస్ట్రీ & ITI ఫ్రెషర్స్ కావలెను. జీతం: 13,000 - 17,000 రూం + మీ. సౌకర్యం. ✆ 9553633437/ 9951037941.

కూకట్‌పల్లిలో 3d Wheel Alignment టెక్నీషియన్ కావలెను. జీతం: 15000/- సంప్ర: 9959744558/ 7013791468

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

కావలెను: MNC కం॥ని నేచురల్, ఆర్గానిక్ హెల్త్‌కేర్ ప్రాజెక్ట్ యందు పనిచేయుటానికి ఆర్థిక స్తోమత కలిగిన జిల్లాలు వారిగ బిజినెస్ పార్ట్‌నర్స్ -10 వయస్సు 25సం॥ -50సం॥ Qlf: ఇంటర్ + (21గ్రూప్ రిక్రూట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (20) Qlf: ఇంటర్+వయస్సు-25-45సం॥లు IKP/NGO నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత Payment మీ ట్యాలెంట్ పై ఇవ్వబడును. ఆశక్తి గల స్త్రీ/పు ✆ 9553031184/ 9393252593.

న్యూహెల్త్‌కేర్ సంస్థలో పనిచేయుటకు హెల్త్‌కేర్ అసిస్టెంట్స్, నర్సింగ్ పేషంట్‌కేర్ కొరకు (M/F) కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీ వసతి+ భోజ+ జీ॥ 8000-16000. 9966310143/ 7799087387

TV2 తెలంగాణ ఛానెల్‌లో పనిచేయుటకు తెలంగాణ అన్ని జిల్లాల నుండి రిపోర్టర్స్, జిల్లా ఇంచార్జ్‌లు కావలెను. Ph: 9666167292, 8500591614, 7095009705.

సంగారెడ్డి దగ్గరలో అగ్రికల్చర్ ఫామ్‌లో వ్యవసాయపనులు చేయుటకు అర్జెంటుగా భార్యాభర్తలు కావలెను. వసతి & మంచి జీతం కలదు. ✆ 7702262222

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడీవార్డెన్, లేడీకుక్, వాచ్‌మెన్ ఫ్యామిలీ కావాలి. ఏజ్: 35 సం॥లోపు. భోజనం+ వసతి సౌకర్యం. ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి. ✆ 7702189110.

దుబాయ్‌లో 2సం॥ పాపను చూసుకుంటూ, ఇంటి పని 45 సం॥ దాటిన లేడీ హౌస్‌మేడ్ కావలెను. ఉచిత వీసా, వసతి, భోజనం, జీతం ఇవ్వబడును. ✆ 9963087150/ 7013261061

నల్లగొండ K గ్రిల్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు, చైనీస్ చెఫ్, తందూరి చెఫ్, బిర్యాని చెఫ్, కెప్టెన్ & స్టీవార్డ్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. ✆ 7288882214

గవర్నమెంట్ మీటర్ రెంటర్‌పేట్స్ అమర్చుటకు మండలాల వారీగా అభ్యర్థులు కావలెను. డైలీ ఇన్‌కమ్ ✆ Cell 6281102768, 8187084038

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్ చేసుకోండి. Ph: 9701763388

DRIVERS

John deer Tractor Dojarపై డ్రైవర్‌గా పనిచేయుటకు అనుభవము కావలెను. కొండ పోచమ్మ, సిద్దిపేట. 7799998099/ 9492147362

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

SECURITY GUARDS

మేడ్చల్ ఏరియాలో పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. Sal-10K. సంప్రదించండి. 9246815300 / 040-27795300



TOURS & TRAVELS

శివరాత్రికి రామేశ్వరం జ్యోతిర్లింగ దర్శనం, త్రివేండ్రం, మదురై, కన్యాకుమారి, తంజావూరు, శ్రీరంగం + 30 క్షేత్రాల దక్షిణయాత్ర ఫిబ్రవరి 8న. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

షిరిడి, కొల్హాపూర్ మహాలక్ష్మీ, పండరీపూర్, త్రయంబకం, ఘృష్ణేశ్వర్, పర్లీవైద్యనాథ్, ఔండానాగనాథ్, భీమశంకర్, + 20 క్షేత్రములు జనవరి 30న. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

18-1 గంగాసాగర్ 22 యా॥ 15 రో॥ 21,500/- 22-2 85 వైష్ణవ దివ్య దేశాలు, 18 రో॥ 26-3 అష్ట జ్యోతిర్లింగాలు పంచద్వారకలు 18 రో॥ 3/5 చార్‌ధామ్ 15 రో॥ 18 యా॥. భాస్కర్‌ట్రావెల్స్ 9848486847

గోవా, కర్ణాటక టూర్ గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, మూకాంబిక, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ్ గుజరాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 దిన), గయ, అయోధ్య నైమిశారణ్యం అలహాబాద్, బైద్యనాథ్ జ్యో॥, జనక్‌పూర్, నేపాల్, ఖాట్మాండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారామాలు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌ధామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర ట్రైన్ A/C ఇంటి+ టీ+టిఫిన్+వసతి సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

1/2 & 20/2 గం॥ సాగర్ + కామాఖ్య 6/2 & 6/3 కాశీ 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారకా 20/2 & 6/3 దివ్యక్షే॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేస్తున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధీమా ఇవ్వని ఫసల్ బీమా!

పథకం పట్ల రైతుల నిరాసక్తత ■ కేవలం 160 మందే ప్రీమియం చెల్లింపు

న్యూస్‌టుడే, మెదక్

ప్రకృతి వైపరీత్యాలతో పంట దెబ్బ తిని నష్టపోతే పరిహారం అందించి ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులు నిరాసక్తత కనబరుస్తున్నారు. ప్రీమియం చెల్లిస్తున్నా పరిహారం మంజూరు కాకపోతుండటమే ఇందుకు కారణం. దాదాపు ప్రతి పంట సాగు సీజన్‌లో జిల్లాలో అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పంటకు బీమా చేయించుకుంటే పరిహారం అంది నష్టాల నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉంది. అధికారులు రైతులతో ప్రీమియం కట్టించడంపై చూపిస్తున్న శ్రద్ధ నష్టపోయిన సందర్భాల్లో పరిహారం ఇప్పించడంపై చూపడం లేదు. దీంతో చాలా మంది రైతులు ప్రీమియం చెల్లింపునకు వెనుకంజ వేస్తున్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలో బ్యాంకు రుణాలు తీసుకోని రైతులు కేవలం 160 మంది మాత్రమే ఫసల్ బీమాకు ప్రీమియం చెల్లించడం గమనార్హం.


సాగు చేసిన వరి

2017-18 యాసంగి సీజన్‌కు సంబంధించి ఫసల్ బీమా విధి విధానాలను గత నవంబరు నెలలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఖరారు చేసింది. జిల్లాలో వరికి గ్రామం యూనిట్‌గా, జొన్న, మొక్కజొన్న, శనగ, పొద్దుతిరుగుడు, ఉల్లి పంటలకు మండలం యూనిట్‌గా బీమా వర్తించనుంది. ప్రభుత్వం జిల్లాలో ఈ పథకం అమలుకు ఐసీఐసీఐ లాంబార్డ్ బీమా సంస్థను ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా ఎంపిక చేసింది. వరి రూ. 72,500, మొక్కజొన్న రూ. 82,500, పొద్దుతిరుగుడు రూ. 57,500, శనగ రూ. 40,000, వేరుసెనగ పంటను రూ. 50,000గా నిర్ణయించారు. ఆయా పంటలకు బీమా చేయించుకోదలచిన రైతులు బీమా మొత్తంలో 1.5 శాతం ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ప్రస్తుత యాసంగి సీజన్‌లో అన్ని రకాల పంటలు కలిపి 1,01,612 ఎకరాల్లో సాగు కానున్నాయి. పంటల వారీగా చూస్తే వరి 37,010 ఎకరాలు, మొక్కజొన్న 20,812 ఎకరాలు, శనగ 4,057 ఎకరాలు, జొన్న 3,392 ఎకరాలు, గోధుమ 870 ఎకరాలు, వేరుసెనగ 1,162 ఎకరాలు, పొద్దుతిరుగుడు 3,697 ఎకరాలు, ఉల్లి 2,845 ఎకరాల్లో సాగవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో దాదపు ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో వడగళ్ల వానలతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నందున ఆయా పంటలు సాగుచేసే ప్రతి రైతు బీమా చేయించుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందని వ్యవసాయాధికారులు సూచించారు. ఆయా పంటలకు బీమా ప్రీమియం చెల్లింపు గడువు గత నెల 31తో ముగిసింది. వివిధ బ్యాంకుల్లో ఖాతాలున్న రైతులు 25 వేల మంది వరకు ఉండగా, కేవలం 10,860 మంది రైతులు మాత్రమే రూ. 68 కోట్ల పంట రుణాలు తీసుకున్నారు. ఈ మేరకు ఆయా రైతుల నుంచి సంబంధిత బ్యాంకు అధికారులు ఫసల్ బీమా పథకానికి ప్రీమియం కట్టించుకున్నారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోని రైతులు జిల్లాలో వేలాది మంది ఉండగా జిల్లాలోని అన్ని మండలాల్లో కలిపి కేవలం 160 మంది మాత్రమే ఫసల్ బీమా ప్రీమియం చెల్లించడం గమనార్హం. రైతులకు రుణాలు ఇచ్చేటపుడు బ్యాంకు అధికారులు విధిగా ప్రీమియం మినహాయించుకుని సంబంధిత బీమా కంపెనీలకు చెల్లించి ఇక తమ పని అయిపోయిందని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. వడగళ్లతో పంటనష్టం జరిగిన సందర్భాల్లో సంబంధిత బీమా కంపెనీకి సమాచారం అందించాల్సిన బాధ్యత సదరు బ్యాంకు అధికారులపై ఉన్నా అమలు కావడంలేదు. ఫలితంగా పంట నష్టపోయినా బీమా ప్రీమియం చెల్లించిన రైతులకు పరిహారం మంజూరు కావడం లేదు. గతేడాది బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న 41,632 మంది రైతులకు 56,480 ఎకరాలకు సంబంధించి రూ. 7.2 కోట్లు బీమా ప్రీమియంగా చెల్లించారు. జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో అకాల వర్షాలతో పంట నష్టం జరిగినా ఏ ఒక్కరికి బీమా పరిహారం అందలేదు. ఈ పరిస్థితి కారణంగా రైతులు ప్రీమియం చెల్లించినా ప్రయోజనం ఉండటం లేదని చెప్పి పంటల బీమాకు ముందుకు రావడంలేదు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని రైతులకు నష్టం వాటిల్లిన సందర్భాల్లో బీమా ప్రీమియం చెల్లించిన వారికి కచ్చితంగా పరిహారం మంజూరయ్యేలా సంబంధిత బ్యాంకు, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటే కేంద్ర పథకానికి సార్థకత ఉంటుంది.

ధూపం..దీపం.. నైవేద్యం..!

(మొదటిపేజీ తరువాయి) పథకాన్ని అమలు చేయాలని సర్కారు సంకల్పించింది. ఎంపిక చేసిన దేవాలయాలకు నెలకు కొంత నగదు, అర్చకులకు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది.

ఉమ్మడిగా 865..

పథకం కోసం ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి 865 దరఖాస్తులు సంగారెడ్డిలోని దేవాదాయశాఖ కార్యాలయానికి చేరాయి. సిద్దిపేట జిల్లా నుంచి 253, సంగారెడ్డి జిల్లా 389, మెదక్ జిల్లా నుంచి 223 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రేషన్ అయిన దేవాలయాలు 5 వేల వరకు ఉన్నాయి. దేవాదాయ శాఖ నిర్ణయించిన అర్హతలు ఉన్నవి.. అందుబాటులో ఉన్న పురోహితులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కృష్ణప్రసాద్, పర్యవేక్షకులు శివరాజ్, అర్చక సమాఖ్య ప్రతినిధులతో కూడిన బృందం ఆలయాల వద్దకు వెళ్లి పరిశీలిస్తుంది. ఈ ప్రక్రియను కొత్త జిల్లాల సంయుక్త పాలనాధికారులు పర్యవేక్షిస్తారు. అక్కడి పరిస్థితులపై ప్రత్యేక బృందం నివేదిక తయారు చేస్తుంది. నిబంధనల మేరకు ఎంపికైన ఆలయానికి ప్రతినెలా ధూపదీప నైవేద్యం కోసం రూ. 2 వేలు చొప్పున ఇస్తారు. అర్చకుని గౌరవ వేతనంగా రూ. 4 వేలు చెల్లిస్తారు.

పరిశీలించి.. నివేదిక పంపుతాం

- కృష్ణప్రసాద్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఉమ్మడి మెదక్ జిల్లా

ధూపదీప నైవేద్య పథకానికి దరఖాస్తులు చేసుకున్న అన్ని ఆలయాలను ప్రత్యేక బృందం పరిశీలిస్తుంది. అక్కడ సేకరించిన వివరాలతో నివేదిక తయారు చేస్తాం. ఉమ్మడి జిల్లా పరిధిలో మంగళవారం నుంచి పరిశీలన మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నాం. నివేదికను కమీషనర్ కార్యాలయానికి పంపిస్తాం. అక్కడ తుది ఎంపిక జరుగుతుంది.

మెరుగైన వైద్య సదుపాయాలకు కృషి


గజ్వేల్ వంద పడకల ఆస్పత్రిలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, నేతలు

గజ్వేల్, న్యూస్‌టుడే: గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలో నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రిని శనివారం ఆయన సందర్శించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌కు సకల సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ఇప్పటికే హైరిస్కు కేంద్రం ద్వారా పేదలకు ఎంతగానో లబ్ధి చేకూరుతోందన్నారు. వంద పడకల ఆస్పత్రి అందుబాటులోకి వస్తే ఇక పేద రోగులు వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన బాధ తప్పుతుందన్నారు. రోడ్లు, విద్యుత్తు, పింఛన్‌లు, రెండు పడకగదుల ఇళ్లు, నిరంతర విద్యుత్తు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ తెరాస ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతుంటే రాష్ట్రంలోని ప్రతిపక్షాలు జీర్ణించుకోవటం లేదన్నారు. లేనిపోనివి కల్పించుకుంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. జీపీఎస్పీ ఛైర్మన్ భాస్కర్, వైస్‌ఛైర్మన్ అరుణ, కౌన్సిలర్లు, తెరాసవి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు మదు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత తదితరులున్నారు.


ప్రదర్శనగా వస్తున్న తమ్మినేని, కోదండరాం, చాడ, నేతలు

దళిత వ్యతిరేక ప్రభుత్వమిది..

నేరెళ్ల పాదయాత్రలో ప్రజాసంఘాల ధ్వజం

ఈనాడు డిజిటల్, సిద్దిపేట, న్యూస్‌టుడే– సిద్దిపేట అర్బన్, చిన్నకోడూరు

రాష్ట్ర ప్రభుత్వం దళితులకు వ్యతిరేకంగా పాలన సాగిస్తోందని ప్రజాసంఘాల నాయకులు ధ్వజమెత్తారు. శనివారం సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు చేపట్టిన పాదయాత్రలో భాగంగా తెలంగాణ ఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇతర ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. నేరెళ్ల ఘటన అమానుషమైందని.. ఇప్పటికీ బాధితులకు న్యాయం చేసేలా సర్కారు చొరవ తీసుకోకపోవడం బాధాకరమని ఆచార్య కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బాధితులకు మానవతా దృక్పథంతో వైద్యసేవల్ని అందించకపోవడం దారుణమన్నారు. మరోవైపు కేసు ఉప సంహరించుకునేలా బాధితులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. కామరెడ్డి జిల్లాలో జరిగిన ఘటనలోనూ ఇసుక కేసును పక్కదోవ పట్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అనంతరం తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సర్కారు అనుసరిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. సిద్దిపేట జిల్లా పరిధిలో సుమారు 25 కి.మీ మేర పాదయాత్ర కొనసాగింది. చిన్నకోడూరు మండలం రామంచ వద్ద భోజన సమయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నేతలు రాజన్న సిరిసిల్ల జిల్లా వైపు నడిచారు. పలు మండలాల నుంచి వచ్చిన ప్రజాసంఘాల నాయకులు యాత్రకు మద్దతు తెలిపారు. పాదయాత్రలో మాజీ ఎంపీ మధుతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి మందపవన్, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, నాయకులు వెంకటనర్సింహారెడ్డి, రేవంత్‌కుమార్, రాజిరెడ్డి, యాదవరెడ్డి, గోపాలస్వామి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య కొనుగోళ్లకు సీసీఐ సై..!

(మొదటిపేజీ తరువాయి) సేకరించినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో కొనుగోలు చేసిన సరకుతో కలిపితే మొత్తంగా 13 లక్షల క్వింటాళ్లు దాటినట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు క్వింటాలు గరిష్ఠ ధర రూ. 5200, కనిష్ఠంగా రూ. 3900 పలికింది. డిసెంబరులో కొంత మంది రైతులకు ఆ ధర అందింది. చాలా మంది తక్కువ ధరకే అమ్ముకున్నారు. అక్టోబరులో అల్పపీడన ద్రోణి కారణంగా వర్షాలు కురియటంతో పంట తడిసిపోయి ధర రాలేదు. ఇది చిన్న రైతులపై తీవ్ర ప్రభావం చూపింది.


ప్రక్రియ మొదలైంది

- రాజశేఖరశర్మ, మార్కెటింగ్ శాఖ డీఎంవో

జిల్లాలో సీసీఐ అధికారులు వాణిజ్యపరంగా గజ్వేల్‌లో కొనుగోళ్లు చేపట్టారు. మార్కెట్‌యార్డుల్లోకి రైతులు తీసుకొచ్చే పత్తిని మాత్రమే కొంటున్నారు. పత్తి మిల్లుల వద్ద అనుమతించడం లేదు. చేర్యాల, హుస్నాబాద్ తదితర ప్రాంతాల్లోనూ కొనుగోలు చేస్తారు.

కోమటిబండ కళకళ





గుట్టకు వెళ్లేదారిలో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ దీపాలు

ఆహ్లాదం పంచేలా సొబగులు

కోమటిబండ కొత్త అందాలను సంతరించుకొంది. ఏపుగా పెరిగిన మొక్కలు, ఏనుకున్న ఈత చెట్లు, గరక పరుపులను తలపించే పచ్చికతో చూడచక్కని అందాలతో సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ప్రజల దాహార్తి సమస్యకు శాశ్వత పరిష్కారంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్‌భగీరథ పథకం ప్రారంభ వేదిక ఇది. 2016 ఆగస్టు 7న ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ ప్రాంతాన్ని సుందరంగా ఉంచాలన్న సంకల్పంతో అధికారులు ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఆర్చి, మొక్కలు, ఎల్ఈడీ దీపాలు, నీటి ఫౌంటేన్ అన్నింటి వద్దా పచ్చదనం ఉట్టిపడుతుండటంతో పాటు ఎత్తైన కొండపై చల్లని పైరుగాలులు తాకుతుంటాయి. మొత్తం 50 ఎల్ఈడీ దీపాలు బిగించారు. ఈఈ, డీఈ కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటుచేశారు. ఇక్కడున్న 1.40 కోట్ల లీటర్ల పెద్ద సంపులు, 1 కోటి లీటర్ల రెండు పెద్ద ట్యాంకుల ద్వారా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు తాగునీరు సరఫరా అవుతుంది. మొత్తంగా గుట్టపై రూ.10 కోట్ల వ్యయంతో ఆకట్టుకునే సదుపాయాలు కల్పించారు.

– న్యూస్‌టుడే, గజ్వేల్



ఆకర్షణగా పెంచిన ఈత చెట్లు



భగీరథ నీటి ట్యాంకుల చుట్టూ మొక్కలు

పండగ సందడి



గ్రామాలకు సంక్రాంతి కళ వస్తోంది. గంగిరెద్దుల ప్రదర్శనలు, కోలాహలం పండగ దగ్గర్లోనే ఉందని చాటుతున్నాయి. మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లిలో బసవన్నలతో గంగిరెద్దుల వాళ్లు చేస్తున్న విన్యాసం ఇది.

- న్యూస్‌టుడే, మనోహరాబాద్

ఇంటింటా బీమా.. ఊరంతా ధీమా

తమ జీవితాలపై భద్రత కోసం, భావితరాల జీవనానికి దిశానిర్దేశం చేయడానికి ఈ గ్రామమంతా స్పందించింది. ప్రభుత్వ ప్రచారాన్ని ఆకళింపు చేసుకుంది. ఇంటింటికీ జీవిత బీమా పాలసీ ఉన్న గ్రామంగా కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి నిలిచింది. రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఈ ఊర్లో మొత్తం 415 ఇళ్లు ఉండగా 435 కుటుంబాలున్నాయి. కుటుంబానికి ఒకటి చొప్పున తపాలా బీమా తీసుకున్నారు. దాంతో సంపూర్ణ గ్రామీణ తపాలా జీవిత బీమా గ్రామంగా గుర్తింపులోకి వచ్చిందని ఉమ్మడి జిల్లా తపాలా శాఖ సూపరింటెండెంట్ సురేష్ కుమార్ తెలిపారు.

– న్యూస్‌టుడే, కొండపాక





సేంద్రియ సాగులో అతివల సత్తా



మహిళల పంట.. పురుగు మందులు లేవంట!

న్యూస్‌టుడే, జగదేవపూర్

గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో తమదైన ముద్ర వేసుకుంటున్నారు. గతంలో కేవలం నాట్లు, కోత పనులతోనే సరిపెట్టుకునే మహిళలు నేడు వ్యవసాయంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సేంద్రియ విధానంలో పంటల సాగుతో లాభాలబాట పడుతున్నారు. తగ్గిన భూగర్భ జలమట్టంతో కొన్నేళ్లుగా వ్యవసాయం అంటేనే విరక్తిభావం పెరిగిపోతున్న తరుణంలో.. ఆరుతడిగా కూరగాయలు పండిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతులపై ప్రత్యేక కథనం.

దశాబ్దాల కాలంగా ఒకే తరహాలో సేద్యం చేయడంతో నష్టాల బారిన పడిన రైతులు అధిక శాతం మంది ఉన్నారు. దీనికితోడు ప్రకృతి సహకరించక వ్యవసాయంలో నష్టాలు తప్పనిసరిగా మారాయి. దీంతో వ్యవసాయం తమకు అచ్చిరాదని పలువురు రైతులు తమ పొలాలను బీడుగా ఉంచిన సంఘటనలు అనేకం ఉన్నాయి. క్రమంగా వారిలో సాగు విధానంపై పట్టు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో మర్కూక్ మండలం చేబర్తి, వరదరాజ్‌పూర్, అంగడికిష్టాపూర్ తదితర గ్రామాల మహిళలు తమ పొలం బాట పట్టారు. బీడుగా ఉన్న భూముల్ని పచ్చగా మార్చారు. అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటితో ఆరుతడి పంటలు సాగు చేస్తూ ఒకటి రెండు సంవత్సరాల్లోనే పూర్తి పట్టు సాధించి నష్టాలు లేని సాగు వైపు పయనిస్తున్నారు.

ఆరోగ్యమే లక్ష్యం

తాము తినడంతో పాటు తమ గ్రామస్థులకు అందిస్తున్న కూరగాయల్లో రసాయనాల అవశేషాలు లేకుండా ఉండేలా మహిళా రైతులు పాటు పడుతున్నారు. అధిక ధరలకు రసాయనిక ఎరువులు కొని వినియోగించడం తమకు గిట్టుబాటు కాదని గుర్తించి పేడ, ఆకు అలం, ఎర్రల ఎరువులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన ఆయా గ్రామాల ప్రజలు మహిళా రైతుల వద్ద కూరగాయలు కొనేందుకు పోటీ పడుతున్నారు. ఈ పరిణామంతో గత మూడేళ్లుగా వీరంతా లాభాల బాటలో పయనిస్తున్నారు.



గాలి టమాట, నేల కాకరతో లాభాలు

వరదరాజ్‌పూర్ గ్రామానికి చెందిన **కేతిరెడ్డి లక్ష్మి** తనకున్న నాలుగెకరాలలో కూరగాయల సాగుతో పాటు కోళ్ల పరిశ్రమ ఏర్పాటు చేసుకుని అధిక లాభాలు పొందుతున్నారు. మూడెకరాల పొలంలో గాలి టమాట, నేల కాకర పంటలు సాగు చేయడంతో తక్కువ శ్రమతోనే అధిక దిగుబడులు వచ్చేలా ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం అందించిన బిందు పరికరాల సహాయంతో తక్కువ నీటితో కూరగాయల సాగు చేస్తున్నారు. వర్షాలు తగ్గిన వెంటనే ఎకరంలో టమాట, మరో ఎకరంలో కాకర సాగు చేశారు. పందిరి, కర్రలు లేకుండానే పాదులు నేలపై పాకి కాయలు కాశాయి. వారానికి రెండు సార్లు కోసి మార్కెట్‌కు తరలిస్తున్నారు. గంప వ్యాపారులు లక్ష్మి పొలం వద్దకే వచ్చి కూరగాయలు కొనుక్కెళ్లి గ్రామాల్లో అమ్ముకుంటున్నారు. వంకాయల్ని చిరువ్యాపారులు తీసుకెళ్లి సంతల్లో అమ్ముకుంటున్నారు. వేసవిలో పొలంలో చెరువు మట్టి తోలించడంతో ఎరువుల అవసరం లేకపోయింది. బ్యాంకు రుణంతో పొలంలోనే 11 వేల కోడిపిల్లల సామర్థ్యంతో ఫారం నిర్మించుకున్నారు. ఒక్కే ఒక్క బోరులో పడిన కొద్దిపాటి నీటినే ఆ కోడిపిల్లలకు, పొలానికి సరిపెడుతున్నారు.



తక్కువ నీటితో ఎక్కువ రకాలు

మర్కూక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన మహిళలు ఎక్కువ మంది కూరగాయల సాగు వైపు దృష్టి సారించారు. గ్రామానికి చెందిన **పొయ్యిల స్వప్న** తమకున్న ఆరు ఎకరాల పొలంలో వివిధ పంటలు సాగుచేస్తోంది. కుటుంబం తిండిగింజల కోసం రెండెకరాలలో వరి వేయగా, మిగిలిన పొలాన్ని నాలుగు భాగాలుగా విభజించి పలు రకాల కూరగాయలు పండిస్తోంది. టమాట, కాకర, బీర, సొర వంటి పంటలతో పాటు మిర్చి, బీన్స్ సాగు చేసి దిగుబడులను గ్రామంలోనే గంప వ్యాపారులకు విక్రయిస్తున్నారు. మిగిలిన పంటను వంటిమామిడి మార్కెట్‌కు తరలించి అక్కడ అమ్ముకుంటున్నారు. పురుగు మందులు వాడకుండా, తక్కువ ఖర్చు, తక్కువ నీటితో వీలైనన్ని ఎక్కువ రకాలు పండిస్తున్నారు. పెట్టుబడి తక్కువగా ఉండటం, మంచి దిగుబడులు, నాణ్యత కారణంగా ఏ రోజూ అమ్మకుండా మిగిలిన రోజులు లేవన్నారు.



బీన్స్ సాగు బాగు

పరిమిత నీటి వనరులతో లాభాల పంటలు సాగు చేయాలనే లక్ష్యంతో చేబర్తికికి చెందిన **వెంకటమ్మ** ఏటా సోయా బీన్స్, టమాట ఎక్కువగా పండిస్తోంది. సోయాబీన్స్ కాయలకు మంచి డిమాండ్, ధర ఉంటే కాయల్ని అమ్ముకుంటారు. ధర గిట్టుబాటు కాని సమయంలో చేనుపైనే ఎండబెట్టి అనంతరం కాయలు కోసి గింజలు తీసి అమ్ముకుంటూ నష్టం లేకుండా చూసుకుంటోంది.



క్యాబేజీ అనుకూలం

ఏటా క్యాబేజీ పంట సాగు చేసి మంచి లాభాలు ఆర్జిస్తున్న **అంజమ్మ**ది మర్కూక్ మండలం చేబర్తి. మూడు ఎకరాలలో గత ఐదేళ్లుగా కూరగాయలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం రాయితీపై అందించిన బిందు పరికరాల సాయంతో క్యాబేజీతో పాటు మిర్చి, అల్లం పండిస్తున్నారు. బోరు బావిలో తక్కువ నీరే ఉండటంతో ఆరుతడి పంటలకు సరిపోతున్నాయని, స్థానికంగా లభించే జీవ ఎరువులే వాడుతూ సాగు వ్యయాన్ని తగ్గించుకుంటున్నామని చెప్పారు.

స్వయం నిర్దేశకులు

సొంత గ్రంథాలయంలో చదివి కొలువుల సాధన

న్యూస్‌టుడే, తూప్రాన్, మనోహరాబాద్

ప్రభుత్వ కొలువులు సాధించాలని ప్రస్తుతం యువకులెందరో ఉవ్విళ్లూరుతున్నారు. ఇలాంటి ఆశయం ఉన్న వారే మనోహరాబాద్‌లో ఒక్కటై ఏకంగా గ్రంథాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. 2012 ఆగస్టు 19వ తేదీన గ్రామంలోని ఓ పాతభవనంలో పుస్తకాలయాన్ని ఏర్పాటుచేసి వివేకానంద గ్రంథాలయంగా నామకరణం చేశారు. యువకులు ఎవరికి వారు సేకరించిన వివిధ రకాలైన పుస్తకాలతో పాటు పోటీ పరీక్షల సరంజామాను దాతల తోడ్పాటుతో కొని అక్కడ ఉంచారు. ఇలా గ్రామంలోని సుమారు 50 మంది యువకులు నిత్యం ఇక్కడ చేరి పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఒకరిని చూసి ఒకరు ఇలా ఉదయం, సాయంత్రం వేళ సన్నద్ధమై రైల్వే, ఎస్సై, కానిస్టేబుల్, వీఆర్వోతో పాటు పలు పరీక్షలు రాశారు. ఈ క్రమంలో కొందరు ఉద్యోగాలు సాధించారు. వారిని చూసి మిగతావారు మరింత కసిగా సిద్ధమవుతున్నారు. ఇలా సొంతంగా ఏర్పాటుచేసుకున్న గ్రంథాలయంలో చదివి ప్రభుత్వ కొలువులు సాధించడాన్ని అంతా ప్రశంసిస్తున్నారు.



మనోహరాబాద్‌లోని వివేకానంద గ్రంథాలయంలో పత్రికలు చదువుతున్న యువకులు



మనోహరాబాద్‌కు చెందిన ఉస్మాన్ - జైనాబీ దంపతుల కుమారుడు **సిరాజ్** బీటెక్ పూర్తిచేశాడు. తండ్రికి ఉన్న కోడి మాంసం దుకాణంలో పనిచేస్తూనే స్థానికంగా ఉన్న గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యాడు. ఈ ప్రయత్నంలో మొదట కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. దానిపై ఆసక్తి లేక చేరలేదు. ఇంతలో ఆర్డీఏలో కానిస్టేబుల్ నోటిఫికేషన్ వెలువడటంతో సాధించి విధుల్లో చేరాడు. ఆ తర్వాత 2017లో పరీక్ష రాసి టీఎస్‌పీసీలో బెటాలియన్ ఎస్సైగా ఎంపికయ్యాడు. ప్రస్తుతం శిక్షణలో ఉన్నాడు. తోటి యువకులకు పోటీ పరీక్షలకు సలహాలు, సూచనలు ఇస్తూనే అనుకున్న కొలువు సాధించాడు.



వెంకటేశంగౌడ్- విజయ దంపతుల కుమారుడు **హరీశ్‌గౌడ్..** స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సలహాలు, సూచనలతో వివేకానంద గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యాడు. మొదట 2012 కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. దీన్ని వదులుకొని మరింత పట్టుదలగా చదివి రైల్వేలో ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం తమిళనాడులో ఉద్యోగం చేస్తున్నాడు. భవిష్యత్తులో అవకాశం ఉంటే ఉన్నత చదువులు చదువుతానని హరీష్ అంటున్నాడు.



రాజగౌడ్- వసంత దంపతుల కుమారుడు **వేణుగౌడ్** తల్లిదండ్రుల కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కొలువు సాధించాలని నిర్ణయించుకున్నాడు. బీటెక్ పూర్తిచేశాక గ్రామంలోని యువకుల గ్రంథాలయంలోనే అందుకు సిద్ధమయ్యాడు. 2012లో ప్రయత్నించి తక్కువ మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయాడు. ఇదే పట్టుదలతో చదివి 2017లో పోలీసు ఉద్యోగం సాధించాడు.



బాలచంద్రయ్య- లలిత దంపతుల కుమారుడు **నర్సింలు** తల్లిదండ్రులకు వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటూనే ఖాళీ సమయంలో తోటి యువకులతో కలిసి గ్రంథాలయంలో పుస్తకాలతో కుస్తీ పట్టేవాడు. గణితంలో నర్సింలు రాణిస్తుండటంతో స్నేహితులు సైతం ఇతని వద్ద తర్ఫీదు తీసుకునేవారు. ఇలా తోటివారికి సహకరిస్తూనే 2017వ సంవత్సరంలో పోలీసు ఉద్యోగం సాధించాడు.

పక్కా భవనం మంజూరుచేయండి: పోలీస్ వెంకట్‌రెడ్డి, వివేకానంద యువజన సంఘం సభ్యుడు



మనోహరాబాద్‌లో దాతల సహాయంతో యువకులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న గ్రంథాలయం మంచి ఫలితాలు ఇస్తోంది. నిరుద్యోగ యువకులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎంతగానో దోహదపడుతోంది. అధికారులు స్పందించి మనోహరాబాద్‌లో గ్రంథాలయ భవనానికి నిధులు మంజూరుచేయాలి. అన్ని సౌకర్యాలతో భవన వసతి ఉంటే గ్రామంలో మరింత మంది యువకులు కొలువులు సాధించే అవకాశం ఉంది.



బాలికలకు యోగాభ్యాసం

కస్తూర్బాలలో ప్రత్యేక తర్ఫీదు

న్యూస్‌టుడే, గజ్వేల్‌గ్రామీణ

ప్రభుత్వ విద్యాలయాల్లోని బాలికలు చురుగ్గా ఉంటూ, మెరికలుగా మారాలనే ఉద్దేశంతో సరికొత్త కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. పేద విద్యార్థినులు ఉండే కస్తూర్బా పాఠశాలల్లో ఇటీవల కాలంలో సౌకర్యాలు మెరుగుపరిచారు. ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యేకంగా యోగసనాలు నేర్పిస్తున్నారు.


సిద్దిపేట జిల్లాలో 23 కస్తూర్బా బాలికల విద్యాలయాలున్నాయి. వీటిల్లో ఆరో తరగతి నుంచి 10వ తరగతి వరకు 2569 మంది బాలికలు చదువుతున్నారు. వీరికి ఎప్పటికప్పుడు పౌష్టికాహారం, పరిశుభ్రత ప్రయోజనాలు తెలియజేస్తున్నారు. ముందుముందు ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా ఉండటం, మనసు, శరీరం ఉల్లాసంగా ఉండేలా యోగా చేయిస్తున్నారు. దశలవారీగా ఆసనాలు వేయిస్తున్నారు. అనతికాలంలో ఇక్కడి విద్యార్థినులు యోగాలో రాణిస్తూ ఆకట్టుకుంటున్నారు.

పోటీతత్వం వచ్చింది

- జ్యోతి, పీఈటీ, యోగా శిక్షకురాలు, గజ్వేల్

కస్తూర్బాలలో కొన్ని నెలలుగా యోగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. మొదట్లో పిల్లలు పెద్దగా శ్రద్ధ చూపలేదు. క్రమంగా ఒకరిని చూసి మరొకరు సాధన చేశారు. ఇప్పుడు అందరూ ఆసక్తిగా నేర్చుకుంటున్నారు. ఆసనాలు వేయడంలో వారిలో పోటీతత్వం పెరిగింది.





సుక్కేసినోళ్లకు...

చుక్కలు కనిపించాయ్!

- కట్టుదిట్టంగా వ్యవహరించిన ట్రాఫిక్ పోలీసులు
- మత్తు...చిత్తు నియంత్రణకు ప్రత్యేక వ్యూహం
- 2017లో 23 శాతం తగ్గిన ప్రమాదాలు

ఈనాడు, హైదరాబాద్

మితిమీరి మద్యం తాగి వాహనాలు నడిపితే... మీరు ఎక్కడున్నా మేం పట్టుకుంటాం.. అంటూ కొత్త సంవత్సరం ముందు రోజు మందుబాబులను హెచ్చరించిన ట్రాఫిక్ పోలీసులు అన్నంతపనీ చేశారు. మద్యం మత్తులో వేగంగా దూసుకెళ్లే వారికి చుక్కలు చూపించారు.

డిసెంబరు 31, 2017 నుంచి జనవరి 1, 2018 ఉదయం ఐదు గంటల వరకూ నగరంలో అన్ని రహదారులపై మోహరించారు. బైకు.. స్కూటర్... ఆటో.. కారు.. ఇలా 22,500 వాహనాలను నిలిపారు. వాహన చోదకులకు శ్వాస పరీక్షలు నిర్వహించారు. మోతాదుకు మించి మద్యం తాగినట్టు నిర్ధరణ అయితే చాలు... వారూ.. వీరూ.. అన్న తేడాలేకుండా వెంటనే వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే టీవీ యాంకర్ ప్రదీప్ చిక్కాడు. కొత్త సంవత్సరం వేళ రహదారులు రక్తసిక్తం కాకూడదన్న భావనతో పోలీస్ ఉన్నతాధికారులు ఇలా చేశారు. వీరి వ్యూహం ఫలించి కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఒక్క ప్రమాదమూ నమోదు కాలేదు.

సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం...

మద్యంతాగి వాహనాలు నడిపితే ఎలాంటి దుష్ఫలితాలొస్తాయన్న అంశాలను ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా రోజూ పోస్టింగ్‌లు ఉంచారు. సంయుక్త కమిషనర్(ట్రాఫిక్) డాక్టర్ వి. రవీందర్ స్వయంగా ట్విట్టర్‌లో డ్రంకెన్ డ్రైవ్ వద్దంటూ పలు సందేశాలను ట్వీట్ చేశారు. ఇక నగరం, శివారు ప్రాంతాల్లో మద్యంమత్తులో ఉన్న చోదకులు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు చేస్తున్నారు. రాత్రివేళల్లో మలుపులు కనిపించపోవడం, వీధి దీపాలు లేకపోవడంతో మందుబాబులు రహదారులపైకి దూసుకెళ్తున్నారు. వీరు వెళ్తున్న ప్రాంతాల్లో రోడ్లు సరిగ్గాలేక గుంతల్లో పడుతున్నారు. వేగంగా వెళ్లే క్రమంలో ఇతరులను ఢీకొంటున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో మద్యం తాగి కారు నడిపిన డ్రైవర్ మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో ఒకరు చనిపోగా... ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నెల వ్యవధిలో మద్యంతాగి వాహనాలు నడిపిన చోదకుల కారణంగా ఐదుగురు చనిపోయారు. వీటన్నింటినీ ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో ప్రస్తావిస్తూ.. మద్యంతాగి వాహనాలు నడపకూడదంటూ పోలీస్ అధికారులు సూచనలు చేశారు. అంతేకాదు.. వారి సూచనలకు స్పందించిన వారిని అభినందించారు.

క్రమంగా తగ్గుతున్నాయ్!



ఏడాది	ప్రమాదాలు	మృతులు
2013	2,409	447
2014	2,585	358
2015	2,485	380
2016	2,271	371
2017	2,034	302

'ఆధార్'తో అనుసంధానించి...

మందుబాబులను పట్టుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు కొత్త పద్ధతులను కనిపెడుతుంటే... నిందితులేమో పోలీస్ వేటనుంచి తప్పించుకునేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేపదే మద్యంతాగి వాహనాలు నడుపుతున్నవారు ప్రమాదాలు ఎక్కువగా చేస్తున్నారని గుర్తించిన ఉన్నతాధికారులు వారి ఆధార్ నంబర్లు తీసుకుంటున్నారు. డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నప్పుడు ట్యాబ్‌తో ఫొటో తీసేప్పుడు వారి ఆధార్ నంబరును నమోదు చేస్తున్నారు. వీటిని వెంటనే కంట్రోల్‌రూంకు పంపుతున్నారు. కంట్రోల్ రూంలో మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడిపిన ప్రతి వ్యక్తి వివరాలు ఫొటో సహా ఉన్నాయి. ఇలా 36 వేల మంది ఫొటోలు, వివరాలు ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అధికారుల దగ్గర ఉన్నాయి. కేసుల భయంతో పేర్లు తప్పు చెప్పినా.. ఆధార్ నంబరు సక్రమంగా తెలపకపోయినా వెంటనే ట్యాబ్ పట్టేసుకుంది. ఒకటి అంతకుమించిన సందర్భాల్లో దొరికిన వారి వివరాల ఆధారంగా న్యాయస్థానంలో వారిపై నివేదికను ఇవ్వడం ద్వారా జైలు శిక్ష విధించేందుకు అర్హులంటూ అందులో నివేదించనున్నారు. ఇటీవలే ట్యాబ్‌ను మరింత ఆధునికీకరించారు. గతంలో రహదారి ఉల్లంఘనకు పాల్పడినా, ఈవ్‌టీజింగ్ చేసినా... ట్యాబ్ చెప్పేస్తుంది. ఉల్లంఘనల వివరాలు, పోలీసుల తాఖీదులూ ట్యాబ్ తెరపై ప్రత్యక్షమవుతాయి. వీటన్నింటి ద్వారా కొత్త సంవత్సరం మందుబాబుల దూకుడుకు అడ్డుకట్ట వేశారు. కొత్తఏడాది ప్రారంభంలోనే కాదు... ఏడాది ఆసాంతం పోలీసుల కట్టుదిట్టమైన చర్యల కారణంగా 2016తో పోలిస్తే 2017లో మొత్తం 23 శాతం ప్రమాదాలు తగ్గాయి.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బొట్టు పెట్టి చెబుతున్నాం..

'చెత్త' వేయొద్దని!

ఇంటింటికి తిరుగుతోన్న డ్వాక్రా మహిళలు

ఈనాడు, హైదరాబాద్

గ్రేటర్‌లో వ్యర్థాల ఉత్పత్తి పెరుగుతోంది. గతంతో పోల్చితే రోజుకు 500 టన్నులు అదనంగా వస్తున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీనివల్ల చెత్త నిల్వ కేంద్రాల చుట్టూ జనాలు నివసించలేకున్నారు. జవహర్‌నగర్ చుట్టుపక్కలున్న గ్రామాల్ని వాతావరణ కాలుష్యం ఠారెత్తిస్తోంది. ఇదే 'వ్యర్థ' సంస్కృతి కొనసాగితే నగర వాతావరణం తీవ్రంగా దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలోనే జీహెచ్ఎంసీ వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించింది. డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇచ్చి ఇంటింటి ప్రచారం చేపడుతోంది. ఇల్లాలికి బొట్టు పెట్టి.. చెత్తను తడి, పొడిగా వేరుచేయాలని కోరుతోంది.

పెరుగుతోన్న ఘన వ్యర్థాల సమస్య జీహెచ్ఎంసీకి వణుకు పుట్టిస్తోంది. రోజురోజుకు వ్యర్థాల ఉత్పత్తి పెరుగుతోందని, వాటిని ఎక్కడ వేయాలో తెలియక తల పట్టుకుంటున్నామని పారిశుద్ధ్య విభాగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. 'గతంలో రోజుకు 4 వేల టన్నుల మేర మున్సిపల్ వ్యర్థాలు వచ్చేవి. అవి కాస్తా 4,500 టన్నులకు పెరిగాయి. ఇప్పుడు ఆ పరిమాణం 5 వేల టన్నులకు చేరువైంది. ఏడాదిలో ఈ స్థాయిలో వ్యర్థాలు పెరగడం నగరానికి మంచిది కాదు. వాతావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అలాగని అన్ని ప్రాంతాలపై ఈ ప్రభావం కనిపించదు. వ్యర్థాల నిల్వ జరుగుతోన్న ప్రాంతాల నుంచి ప్రమాదం విస్తరిస్తుంది. అది క్రమంగా నగరం మొత్తానికి పాకుతుంది. దుర్వాసనతో శ్వాస పీల్చుకోలేం. గాలులు వీస్తే చెత్త వీధుల్లోకి వస్తుంది. ఆయా ప్రాంతాల్లో నివసించలేని దుస్థితి ఏర్పడుతుంద'ని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాన్ని అధిగమించేందుకు వ్యర్థాల నిర్వహణే దిక్కంటున్నారు. ముంబయి, పుణె వ్యర్థాలతో తీవ్రంగా నష్టపోయాయి. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు తలెత్తకూడదని ఇంటిస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళల్లో అవగాహన తెస్తున్నామని ముషీరాబాద్ ఉపకమిషనర్ కృష్ణశేఖర్ తెలిపారు.

ఎరువుల సంస్థలు కొంటున్నాయి.. ఇంటి నుంచి సేకరించే వ్యర్థాలను కొంతమేరకు దగ్గర్లోని డీఆర్‌సీ (డ్రై రిసోర్స్ సెంటర్)కి తరలిస్తోంది. అక్కడున్న కార్మికులు చెత్తలోని వేర్వేరు రకాల వస్తువుల్ని విభజిస్తున్నారు. కాగితం, ప్లాస్టిక్, ఇనుము, ఇతర లోహాలను మార్కెట్లో విక్రయించి స్వయం ఉపాధి పొందుతున్నారు. తడి చెత్తకు ప్రభుత్వ తాజా నిబంధన ఉత్తమ పరిష్కారం చూపింది. ఆ నిబంధనల ప్రకారం ఎరువుల కంపెనీలు రసాయన ఎరువులతోపాటు, సేంద్రియ ఎరువులను రైతులకు విక్రయించాలి. దాంతో అన్ని సంస్థలూ సేంద్రియ ఎరువును కొంటున్నాయి. అందులో భాగంగా జీహెచ్ఎంసీ డీఆర్‌సీ కేంద్రాల్లో తడి చెత్తతో తయారవుతున్న సేంద్రియ ఎరువుకు కొత్త మార్కెట్ ఏర్పడినట్లయింది. డీఆర్‌సీ కేంద్రాలతో చెత్త పరిమాణాన్ని కొంతవరకు తగ్గిస్తున్నామని, ప్రజలు ఇదే విధానాన్ని ఇంట్లో అవలంబిస్తే మరిన్ని ఫలితాలొస్తాయని కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

వినూత్న ప్రచారంలో డ్వాక్రా మహిళలు..

వ్యర్థాలను వేరు చేయాలనే సందేశాన్ని చాటేందుకు జీహెచ్ఎంసీ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. డ్వాక్రా మహిళల్ని సీఆర్‌పీ (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్)గా నియమించి ఇంటింటికి తిప్పుతోంది. తడి, పొడి వ్యర్థాలంటే ఏమిటి, వాటిని వేరు చేస్తే నగరానికి కలిగే ప్రయోజనం వంటి అంశాలపై సీఆర్‌పీలకు ముందుగా శిక్షణ ఇస్తున్నామని, అనంతరం వారితో ప్రచార కార్యక్రమం చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే పంపిణీ చేసిన రెండు చెత్త డబ్బాలకు స్టిక్కర్లు అతికించి, గృహిణికి బొట్టు పెట్టి చెత్తను వేరు చేయాలని చెప్తున్నట్లు కమిషనర్ డాక్టర్. బి. జనార్దన్ రెడ్డి వివరించారు.



ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో గృహిణికి బొట్టుపెట్టి అభ్యర్థిస్తున్న సిబ్బంది

గీతలు లేకున్నా

వాతలేనా?



- జరిమానాల మోత మోగించిన ట్రాఫిక్ పోలీసులు
- గ్రేటర్ పరిధిలో రూ.154.12 కోట్లు
- తీరు మార్చుకోవాలంటున్న వాహనచోదకులు

ఈనాడు, హైదరాబాద్

రహదారులపై తెల్లగీతలు లేకున్నా గీత దాటారంటూ చలానాలు... శిరస్త్రాణం లేకుండా వెళ్తుంటే వెనుక నుంచి టపటపమంటూ కెమెరాలతో ఫొటోలు.. ఒక్క నిమిషం రోడ్డుపై వాహనం నిలిపితే చాలు.. రాంగ్ పార్కింగ్ అంటూ జరిమానాలు.. ఇలా ట్రాఫిక్ పోలీసులు నగరంలో రహదారి నిబంధనలు ఉల్లంఘించారంటూ లక్షల్లో కేసులు నమోదు చేశారు. ఏడాది వ్యవధిలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో రూ. 154.12 కోట్లు జరిమానాల రూపంలో రాబట్టారు. ఇందులో సింహభాగం చలానాలు సైబరాబాద్ పోలీసులే జారీచేశారు.

రద్దీ మార్గాల్లో పర్యవేక్షణ అంతంతమాత్రమే

గ్రేటర్ పరిధిలో వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా మూడు కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఇక్కడి రోడ్లపై రోజుకు సగటున 35 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. జాతీయ రహదారులతో పాటు ఔటర్ రింగ్‌రోడ్డు, ప్రధాన నగరంలో వాహన రద్దీని నియంత్రించేందుకు.. 310 కూడళ్లు, టోల్‌ప్లాజాలున్నాయి. కూకట్‌పల్లి- ఎల్బీనగర్, సికింద్రాబాద్- హైటెక్ సిటీ ఈ రెండు ప్రధాన మార్గాల్లో సెలవు రోజులు, పండుగలప్పుడు మినహా నిత్యం ట్రాఫిక్ జామ్‌లే. సికింద్రాబాద్ నుంచి బేగంపేట ఫ్లైఓవర్ వరకు, బంజారాహిల్స్ రోడ్ నంబరు 2/3 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు... ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నా పోలీసుల పర్యవేక్షణ అంతంతమాత్రమే. మెహిదీపట్నం నుంచి టోలిచౌకీ మీదుగా గచ్చిబౌలి వరకు సాయంత్రం, రాత్రివేళల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కొందరు పోలీసులు స్పందిస్తున్నా.. మరికొందరు పోలీసులు, హోంగార్డులు మాత్రం చలానాలపైనే దృష్టి పెడుతున్నారు. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో ట్రాఫిక్ జామ్‌లు నిత్యకృత్యం కావడంతో గంటకు వాహనాల సగటు వేగం 12 నుంచి 14 కిలోమీటర్లు మాత్రమే.



చలానాలు (2017)

కమిషనరేట్	కేసులు (లక్షల్లో)	జరిమానాలు (రూ.కోట్లలో)
హైదరాబాద్	32.63	31.30
సైబరాబాద్	20.16	96.32
రాచకొండ	7.37	26.50
మొత్తం	60.16	154.12

ప్రమాదాలను తగ్గించేందుకే..

ట్రాఫిక్ ఉల్లంఘనలతో జరిగే ప్రమాదాలను తగ్గించడానికే తాము కేసులు నమోదు చేస్తున్నామని పోలీస్ అధికారులు చెబుతున్నారు. కేసులు రాయడం తమకు ద్వితీయ ప్రాధాన్యమని, సాఫీ ప్రయాణమే అసలు లక్ష్యమని చెబుతున్నారు. ఇదే సమయంలో సర్వీస్ రోడ్లపై వాహనాలు నిలిపినా, నో-పార్కింగ్ బోర్డులు లేని చోట్ల ఆపినా సరే.. పోలీసులు చలానాలు పంపుతున్నారని పలువురు వాపోతున్నారు. హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో కూడళ్ల వద్ద తెల్లగీతలు కనిపించకపోయినా.. సీసీ కెమెరాలు అక్కడున్న వాహన చోదకుల ఫొటోలు తీసి కమాండ్ కంట్రోల్‌కు పంపుతుండగా.. అక్కడ నుంచి వాహన చోదకుల చిరునామాలకు ఈ-చలానాలు వెళ్తున్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచైనా పోలీసులు ఈ వైఖరి మార్చుకోవాలని వాహనదారులు విన్నవిస్తున్నారు.

మనుషులం..
కాస్త స్పందిద్దాం!

ఏది జరిగినా ప్రేక్షక పాత్రేనా..?



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే

ఒక చిన్న కోతి పిల్ల రైల్వే విద్యుత్తు తీగ తగిలి కుప్పకూలింది. గమనించిన మరో కోతి వెంటనే దాన్ని అక్కున చేర్చుకుంది. కాపాడేందుకు శతవిధాల ప్రయత్నించింది. పక్కనే ఉన్న నీటిలో వేసింది. కిందకు పైకి లేపింది. గుండెల మీద బాదింది. ఆ కోతి పిల్లకు పునర్జన్మ ప్రసాదించింది..

– ఈ వీడియోను సామాజిక మాధ్యమంలో లక్షల మంది చూశారు. ఎంతో మంది లైక్‌లు కొట్టారు. ఇలాంటి ఘటనే తోటివారికి జరిగితే.. ఎంత మంది ముందుకొస్తున్నారు.? ధైర్యం చేసి సాయపడుతున్నారు.? చాలా తక్కువే అని చెప్పొచ్చు.

బుధవారం జూబ్లీహిల్స్‌లో జరిగిన బైక్ దోపిడీ ఘటనే ఇందుకు నిదర్శనం. రద్దీ మార్గంలో ముగ్గురు యువకులు ఒక వ్యక్తిపై కత్తులతో దాడి చేసి దోపిడీ చేస్తున్నా అక్కడున్న వాహనదారులల్లో ఒక్కరంటే ఒక్కరు స్పందించలేదు. బాధిత యువకుడు దుండగులను ఎదురిస్తున్నా.. అతనికి తోడుగా వెళ్లలేకపోయారు. సామాజిక మాధ్యమాలలో ఎవరో సాహసం చేస్తే చేసి వారికి సలామ్ అని మనసులో అనుకుంటున్నాం. మనవరకు వచ్చే సరికి ప్రేక్షకపాత్ర వహిస్తున్నాం. మనకెందుకులే అని భావిస్తున్నాం. మానవత్వాన్ని చంపుకొంటున్నాం.

ఇరుకైన మనసు!

ఇలాంటి సంఘటనలు ఇటీవలి కాలంలో చాలా జరుగుతున్నాయి. ఒక మహిళను వివస్త్రను చేసినా, ప్రేమ సాకుతో యువతీయువకులను కర్రలతో కొట్టి చంపేస్తున్నా.. సాంకేతికతతో అమానవీయాన్ని చరవాణులలో ప్రచారం చేస్తున్నా మనసు పెద్దదిగా చేసుకొని ఒక్క అడుగు ముందుకు వేయలేకపోతున్నాం.

- రెండు నెలల క్రితం జూబ్లీహిల్స్ రోడ్డు నం: 45 లోనూ జరిగింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తన వాహనంపై వెళ్తుంటే అనుకోని ప్రమాదం చోటుచేసుకొంది. రోడ్డు పక్కన రక్తం కారుతూ పడి ఉన్న అతన్ని చాలా మంది చూస్తూ, దాటుతూ వెళ్లారే తప్ప ఒక్కరూ పట్టించుకోలేదు. చివరికి అటువైపుగా వెళుతున్న ఓ ఎక్సైజ్ అధికారి గమనించి తన వాహనంలో అపోలో ఆసుపత్రికి తరలించారు.
- గతేడాది ఆగస్టులో బెంగళూరులో బీజేపీ ఎమ్మెల్సీ జగ్గేష్ కుమారుడిని కొందరు వ్యక్తులు ఉదయం 9 గంటల ప్రాంతంలో కత్తులతో పొడిచారు. చుట్టూ ఉన్న వారు కాపాడేందుకు ప్రయత్నించకుండా తమ చరవాణులలో ఆ దృశ్యాలను బంధించేందుకు ప్రయత్నించారు.

ప్రమాదకర సాంకేతికత

సాంకేతికత అనేది ప్రజలకు ఉపయోగపడేదిలా ఉండాలి. కాని కొందరు సాయం చేయాల్సింది పోయి సాంకేతికతను ఉపయోగించి మెప్పు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. తాము తీసే దృశ్యాలను సామాజిక మాధ్యమంలో అప్‌లోడ్ చేసి అనుసరించే వారు చెప్పే మాటలతో తృప్తి చెందుతున్నారు. ఎంత మంది లైక్ కొట్టారో చూసుకుని అనుభూతి చెందుతున్నారు. గతి తప్పుతున్న ఈ హృదయ స్పందనపై ఇప్పటికే పలు దేశాల్లో చాలా సంస్థలు అధ్యయనాలు చేశాయి. ఇందులో అలాంటి కఠోర నిజాలు వెలుగుచూస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు చుట్టుపక్కల ఉండే వారు కాపాడటానికి కన్నా ఎక్కువగా వీడియోలు, ఫొటోలు, సెల్ఫీలు తీసుకోవడానికి ఇష్టపడుతున్నారని ఆయా అధ్యయనాలు చెబుతున్నాయి.

కావాలి.. యాదగిరి ధైర్యం..

బైక్ దోపిడీ ఘటనలో యాదగిరి నుంచి కొంతం నేర్చుకోవాలి. దుండగులు కత్తుల చూపినా భయపడలేదు.. కసిగా వారితో పోరాడేందుకు ప్రయత్నించాడు. కిందకు తోసేసినా లేచి పోరాడారు. తన వాహనాన్ని దక్కించుకొనేందుకు చివరి వరకు రాజబోయిన యాదగిరి చేసిన ప్రయత్నం చాలా మందికి కనువిప్పులాంటిది. బుధవారం ఉదయం 11.35 నిమిషాలకు ప్రధాన రహదారిపై ముగ్గురు ఆగంతుకుల్లో ఇద్దరు కత్తులతో బెదిరించారు. అడ్డుకోబోతే పొడిచేందుకు వచ్చారు. శిరస్త్రాణమే ఆయుధంగా వారిని ఎదురించారు. వారి వద్దమారణాయుధాలున్నా వెరవక పెనుగులాడారు. తోసేసి బైక్‌తో ఉడాయించగా వారిపై హెల్మెట్ విసిరాడు. ఇక్కడ యాదగిరి ఒక్కడే.. కాని ఆయన చూపిన ధైర్యం, తెగువ ఇప్పుడు ప్రశంసనీయం 'నేను వారిని ఎదిరించేటప్పుడు చుట్టూ చూస్తున్న వారిలో ఒకరిద్దరు సాయం చేసినా వారిని పట్టుకొనేవాడినని యాదగిరి పోలీసుల విచారణలో తెలిపాడు.

మనకేంటి అనే ధోరణే.. – డాక్టర్ కళ్యాణచక్రవర్తి, మానసిక వైద్య నిపుణులు

ఏదైనా సంఘటన జరిగినప్పుడు చాలా మంది మాకెందుకులే అని అనుకుంటారు.. సాయం చేస్తే అది తమకే చుట్టుకుంటుందని భయపడుతుంటారు. పోలీసులు, కేసులు, కోర్టులు ఇవన్నీ అవసరమా అనే భావనలో ఉంటారు. మనిషి తనకుతాను గిరి గీసుకుని బయటికి రావడం లేదు. మనం అనే భావనకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఉన్నా..ఆ 'మనం' అనేదాంట్లో భార్య, పిల్లలను మాత్రమే చేర్చుకుంటున్నారు. అందుకే అపార్టుమెంట్లో పదుల కుటుంబాలు ఉన్నా.. పక్కింటి వారితో పరిచయం ఉండటం లేదు. అవరాలు తీరుతున్నాయి.. పక్కవారితో ఏం పని అని ఆలోచిస్తున్నారు. అందుకే సామూహికంగా జరిగే వేడుకలు పెరగాలి. అందులో నా భాగస్వామ్యం కావాలి.

నిఘానేత్రాల ఏర్పాటులో భేష్

న్యూస్‌టుడే, సికింద్రాబాద్

నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడం.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ.. అసాంఘిక కార్యకలాపాలను అదుపులో ఉంచడం.. ఇలా వివిధ కారణాల కోసం అవసరమైన ప్రాంతాల్లో సీసీకెమెరాలను ఏర్పాటుచేసి, తద్వారా మంచి ఫలితాలు రాబడుతున్న విషయంలో ఉత్తరమండలం పరిధిలోని చిలకలగూడ ఠాణా భేష్‌గా నిలిచింది. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో నగరంలోనే ఆదర్శంగా ఈ ఠాణా పరిగణనలోకి రావడంతో అక్కడ ఎలాంటి కార్యచరణ అమలుపరుస్తున్నారో అధ్యయనం చేసేందుకు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధికి చెందిన వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావుల నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైల బృందం చిలకలగూడ ఠాణాకు వచ్చింది. మొదటగా ఠాణాలోని కంట్రోల్‌రూం పరిశీలించారు. అనంతరం పద్మారావునగర్, బ్రూక్‌బాండ్‌కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఠాణా పరిధిలో నేరాల సంఖ్య అదుపులోకి వచ్చిన తీరు, నిఘానేత్రాల సాయంతో సాయంతో ఛేధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీసీకెమెరాల ఏర్పాటు కోసం చేసిన ప్రయత్నాలు, ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల చొరవ తదితర వివరాలను గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, ఠాణా అదనపు ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు వివరించారు.

ఠాణా పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు సరళి	
చిలకలగూడ ఠాణా విస్తీర్ణం	11చ.కి.మీ
జనాభా	4లక్షలకుపైగా
గుర్తించిన భవంతులు	8391
ప్రతిపాదించిన సీసీకెమెరాలు	22,905
ఇప్పటివరకు ఏర్పాటుచేసినవి	3,240
మంత్రుల నిధులతో	85
కమ్యూనిటీ కెమెరాలు	75
మొత్తం ఏర్పాటుచేసిన కెమెరాలు	3,400

మిత్రపోలీసింగ్‌తో ఏర్పాటు..: మిత్రపోలీసింగ్ అమల్లోకి వచ్చాక ఠాణా పరిధిలో సీసీకెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కాలనీలు, బస్తీలు, అపార్టుమెంట్లు, వ్యాపారసముదాయాల యజమానులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను వివరించారు. అవగాహన పెంచుకున్న ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు సహకరించారు. మంత్రులు పద్మారావు రూ.50లక్షలు, తలసాని శ్రీనివాస యాదవ్ రూ.15లక్షలను కేటాయించడం విశేషం. ఠాణా పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, ఆలయాలు, చర్చీలు, మసీదులు, ఇతర ప్రధాన కాలనీల్లో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. ఏడాదిన్నర కాలంలో ఠాణా పరిధిలో జరిగిన చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి చాలా కేసులు సీసీ ఫుటేజీల ఆధారంగా పరిష్కరించగలిగారు. పీఎస్ పరిధిలో ఇరవై కాలనీలు, యాభైవరకు బస్తీలు ఉండగా ఇప్పటివరకు పదిహేను కాలనీలు, చాలావరకు బస్తీల ప్రజలు ముందుకువచ్చి సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు.

పద్మారావునగర్‌ను సేఫ్టీజోన్‌గా...: చిలకలగూడ ఠాణా పరిధిలోని పద్మారావునగర్ ప్రాంతాన్ని సేఫ్టీజోన్‌గా రూపొందించాలని పోలీసులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందుకనుగుణంగా అక్కడి ప్రజలతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. అక్కడి ప్రజలు ముందుకువచ్చి వందకుపైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. చిలకలగూడ అదనపు ఇన్‌స్పెక్టర్ స్వంత నిధులతో నిఘానేత్రాల ఏర్పాటుతో కలిగే లాభాలను వివరిస్తూ ఓ పాట రూపొందించి ప్రజలకు చేరవేశారు. కాలనీలవారిగా యువతను ఐక్యం చేస్తూ వారితో ఇంటింటికి ప్రచారం చేయిస్తున్నారు. ఆదర్శ ఠాణాగా గుర్తింపు రావడంపై కావేటీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదం చేస్తున్నాయని తెలిపారు. సీసీ కెమెరాలను అందరూ ఏర్పాటు చేసుకునేలా సమావేశాల ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చేలా కృషిచేస్తామన్నారు.

ప్రగతి 'చక్రం'... ముంచుకొస్తున్న ప్రమాదం...!

- హడలెత్తిస్తున్న సిటీ బస్సులు
- సామర్థ్యం, నిర్వహణా లోపమే అంటున్న డ్రైవర్లు



కేపీహెచ్‌బీ కాలనీ ప్రధాన మార్గంలో చక్రం ఊడిపోవడంతో ఆగిన బస్సు

ఈనాడు, హైదరాబాద్

ఆర్టీసీ బస్సు వస్తోంది. పక్కకు తప్పుకోండి అనేలా నగరంలో సిటీ బస్సుల పరిస్థితి నెలకొంది. కాలం చెల్లిన ఆర్డినరీ బస్సులు.. సామర్థ్యం లేని మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు రహదారుల్లో తిరుగుతూ బెంబేలెత్తిస్తున్నాయి. నిర్వహణా లోపం, సామర్థ్యం లేని బస్సులు రోడ్డెక్కి ప్రయాణికులను, వాహనదారులను హడలెత్తిస్తున్నాయి. బస్సు చక్రాలు ఊడటం, గేరు మారక పోవడం, బ్రేకులు పడని బస్సులు పెను ప్రమాదాలకు సంకేతాలుగా మారుతున్నాయి. అదృష్టం కొద్ది ప్రాణ నష్టం జరగక పోయినా బస్సులోని ప్రయాణికులు గాయాల బారిన పడుతున్నారు. సీట్ల కింద ఉన్న అల్యూమినియం రేకులు ధ్వంసమై కూర్చున్న వ్యక్తి ఏక్షణంలోనైనా బస్సు చక్రాల మధ్య పడిపోయేంతటి ప్రమాదకర పరిస్థితుల్లో బస్సులున్నాయి. నడిరోడ్డు మీద బస్సులు ఆగిపోయిన పరిస్థితి నుంచి ప్రమాదాలకు కారణమయ్యేలా సిటీ బస్సుల పనితీరు మారింది. వరస సంఘటనలే ఇందుకు నిదర్శనం.

మరమ్మతులకు గురైన బస్సులు మచ్చుకు కొన్ని...

- హయత్‌నగర్ డిపో2కు చెందిన ఆర్డినరీ బస్సు మధ్యాహ్నం 3 గంటల సమయంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రధాన మార్గంలో పరుగులు పెడుతోంది. అకస్మాత్తుగా బస్సుకు కుడివైపు ఉన్న రెండు టైర్లు ఊడిపోయి బయటకు వచ్చేశాయి. అనుభవం ఉన్న డ్రైవర్ అవడం వల్ల బస్సు కదలికలో తేడా రావడంతో బస్సు అద్దంలో చూసే సరికి టైర్లు పక్కకు జరిగి కనిపించాయి. దీంతో చాకచక్యంగా బస్సును ఎడమవైపు తీసుకుని ఆపేశారు. ఫలితంగా పెను ప్రమాదం తప్పింది.
- ముషీరాబాద్ డిపో2కు చెందిన మెట్రో ఎక్స్‌ప్రెస్ బుధవారం అమీర్‌పేటలో ముందువెళ్తున్న బస్సును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ప్రయాణికులు నలుగురికి బస్సులోని ఇనుప రాడ్లు గట్టిగా తగలడంతో ముక్కు, మొఖాలు దెబ్బతిని గాయాలపాలయ్యారు. వీరిని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. ఉదయం సమయంలో ఈ ప్రమాదం సంభవించగా బస్సుకు.. బస్సుకూ మధ్యన ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సమయంలో ఎదురుగా బస్సు లేకుంటే ఇతర వాహనదారులు ప్రమాదం బారిన పడేవారు.
- బర్కత్‌పురా డిపోకు చెందిన ఆర్డినరీ బస్సు బుధవారం రాత్రి 11 గంటలకు కొండాపూర్ నుంచి కోఠి వెళ్తుండగా.. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు దాటిన తర్వాత సినీ నటుడు బాలకృష్ణ ఇంటికి ఎదురుగా ఉన్న రోడ్డు మధ్యన బస్సు చక్రాలకు ఉండే ఇరుసు విరిగిపోవడంతో ఆగిపోయింది. చీకటిలో కనిపించక వేగంగా వెళ్తున్న వాహనదారులు ఎక్కడ వెనుక నుంచి బస్సును ఢీకొంటారో అనే భయంతో అర్ధరాత్రి సమయంలో డ్రైవరు, కండక్టరు బస్సు వెనుకనే నిల్చొని వాహనాలను పక్కకు మళ్లించారు.
- ఓ ప్రయాణికుడు సికింద్రాబాద్‌లో మెహిదీపట్నం వెళ్లేందుకు బస్సు ఎక్కాడు. కొంతదూరం ప్రయాణించాక బస్సు కుదుపునకు గురై బస్సు కిందకు సీటు జారినట్టయ్యిందేంటా అని కంగారుగా చూశాడు. ఆందోళనకు గురైన ప్రయాణికుడు వెంటనే బస్సును ఆపి దిగిపోయాడు.

సామర్థ్యం లేనివి..

నగరంలో 29 ఆర్టీసీ డిపోల్లో 3840 వరకు బస్సులున్నాయి. వీటిల్లో సగానికి పైగా సామర్థ్యం లేనివే ఉన్నాయి. ఏసీ బస్సులు 100, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు 960, ఆర్డినరీ బస్సులు 2300 వరకు ఉన్నాయి. మెట్రో బస్సుల్లో 40 బస్సులను మూలన పడేశారు. మరికొన్నిటికి రూ.6 లక్షలు ఖర్చుచేసి మరమ్మతులు చేయిస్తున్నారు. ఆర్డినరీ బస్సులను మాత్రం అలాగే వదిలేయడంతో అవి శిథిలావస్థకు చేరుతున్నాయి.

పదుల సంఖ్యలో ఆగుతున్న బస్సులు..

గతంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో ఎక్కడో ఒక చోట ఒకటి, రెండు బస్సులు ఆగేవి. ఆర్టీసీ బస్సు ఆగిపోతే దానిని తీవ్రంగా పరిగణించేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో ఆర్డినరీ బస్సులు ఆగిపోతున్నాయి. ఇప్పటికిప్పుడు ఏకంగా 400 బస్సులను తొలగించాల్సి ఉన్నా వాటినే నడుపుతూ ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారు. మార్చి నాటికి 150 బస్సులను తొలగించాల్సిన పరిస్థితి ఉంది. ఇలా ఏటా 150 నుంచి 200 బస్సుల వరకూ తగ్గిపోతున్నా.. ఉన్నవాటినే నడుపుతూ ప్రయాణికులను అవస్థల పాలు చేస్తున్నారు. ఈ సంవత్సరం 185 కొత్త బస్సులు సమకూరుతాయనుకుంటున్నారు. అవి ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అద్దె బస్సులతో ఆర్టీసీ నిండిపోయే ప్రమాదం ఏర్పడుతుందని సంస్థ సిబ్బంది వాపోతున్నారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ ఢిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్పిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు ఆయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1-డి	6-డి	11-సి	16-ఎ
2-బి	7-డి	12-బి	17-సి
3-ఎ	8-డి	13-సి	18-డి
4-బి	9-బి	14-బి	19-డి
5-బి	10-ఎ	15-సి	20-బి

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has



other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.

'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.


A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)


Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

బింబా & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



హాయ్! బుజ్జీ!!

బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!

చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!





కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.



ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

వర్గీకరణ చేపట్టాలని డిమాండ్

సిద్దిపేట అర్బన్: కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ ఐకాస యువజన జిల్లా అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో శనివారం జరిగిన ఓ సమావేశంలో మాట్లాడారు. మాదిగలు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత 23 ఏళ్లుగా పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వాపోయారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం కల్లిబొల్లి మాటలతో కాలయాపన చేస్తోందన్నారు. వెంటనే వర్గీకరణ చేపట్టాలని ఈ నెల 8, 9, 10 తేదీల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన దీక్షలు చేపట్టనున్నామని చెప్పారు. మాదిగలు, మాదిగ ఉపకులాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'రాష్ట్రంలో నిరంకుశ పాలన'

నంగునూరు రూరల్: తెలంగాణ రాష్ట్రంలో తెరాస నిరంకుశ పాలన కొనసాగిస్తోందని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. శనివారం మండల కేంద్రం నంగునూరులో ఆయన మాట్లాడుతూ.. తెరాస పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించేవారిపై ప్రభుత్వం దాడులు చేస్తూ అక్రమ కేసులు పెట్టడం రాక్షస పాలనకు నిదర్శనమని తెలిపారు. తెరాస పాలన తీరు ప్రజల్లో భయందోళనకు గురిచేస్తోందన్నారు. నియంతగా వ్యవహరించిన ప్రభుత్వాలు మనుగడ సాగించడం చరిత్రలో లేదన్నారు. ఇకనైనా నిరంకుశ పాలన వీడి ప్రజల సమస్యలు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. గుంటుపల్లి శ్రీనివాస్, చెలికాని యాదగిరి, మద్దెబోయిన శ్రీనివాస్, సంపత్, కిషన్, కోల యాదగిరి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న యాదగిరి, నేతలు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాధ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబులీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రోకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, **శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: **ఉదయం:** 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హజల్, 11-08 ప్రెడేటర్.

SONY PIX: **ఉదయం:** 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.



నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

టమాటాలో సస్యరక్షణ

ఇటీవల టమాటా తోటలను పలు తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయని కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రంగారెడ్డి తెలిపారు.

నారుకుళ్లు: ఇది ఆశిస్తే నారు మొక్క మొదలు మెత్తబడి గుంపులుగా కుళ్లి చనిపోతాయి. మురుగునీటి వసతి సరిగా లేనపుడు నారు ఒత్తుగా ఉన్నపుడు ఈ తెగులు కన్పిస్తుంది. దీని నివారణకు నారుమడుల తయారీ లోనే జాగ్రత్తలు పాటించాలి. ఇసుక నేలలు, తేలిక నేలల్లోనే నారు పెంచాలి. భూమి నుంచి 6 అంగుళాల ఎత్తయిన మళ్లను తయారుచేసుకుని వరుసకు వరుసకు 10 సెం.మీ. ఎడంతో 1.5 సెం.మీ. లోతులో విత్తనాలను విత్తుకోవాలి. నారుమడిని విత్తనం వేయక ముందు వరిగడ్డితో చెత్తాచెదారంతో కాల్చివేయాలి. ఇలా చేయడం వలన తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలు నశిస్తాయి. నారు పోసిన వారం తర్వాత లీటరు నీటికి బ్లైటాక్స్ 3 గ్రాములు కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యాలి.



ఆకుమచ్చ తెగులు సోకిన ఆకు

బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు తాకిడికి ముందుగా ఆకుల మీద చిన్న మచ్చలు ఏర్పడి క్రమంగా గోధుమరంగుకు మారతాయి. ఈ మచ్చలు పెద్దవై నల్లబడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండి రాలిపోతాయి. కాడలపై, కొమ్మలపై, కాయలపై మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కనుక విత్తనాలను లీటరు నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 200 మి.గ్రా. కలిపిన ద్రావణంలో అరగంట పాటు నానబెట్టి విత్తుకోవాలి. పైరుపై తెగులు కనిపించిన వెంటనే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్‌ఆక్సిక్లోరైడ్ + ఒక గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కలిపి తెగులు ఉధృతిని బట్టి పిచికారి చేసుకోవాలి.

ఆకుమాడు తెగులు: నాటిన చేలలో ఆకులపై కాండంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన కాండం విరిగిపోతుంది. ఆకులు ఎండిపోతాయి. కాయల మీద మచ్చలు ఏర్పడి కుళ్లిపోతాయి. నివారణకు లీటరు నీటికి కార్బండిజమ్ + మాంకోజెబ్ 2 గ్రాముల చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.

కాయకుళ్లు తెగులు: ఈ తెగులు భూమిలోని శిలీంధ్రం వలన ఆశిస్తుంది. మొదట కాయలపై నీటి మచ్చలు ఏర్పడి ఆ తర్వాత గోధుమ రంగు లోకి మారి కాయలు మెత్తబడతాయి. నివారణకు కాయలు నేలకు తాకకుండా ఊతం ఏర్పరచాలి. తెగులు సోకిన పైరుపై ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, గరిడేపల్లి.

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
ఎ) అల్లూవియల్ సమూహం బి) లాటరైట్ సమూహం సి) చెర్నోజెమ్ సమూహం డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి

2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
ఎ) అరటి బి) కనకాంబరం సి) ద్రాక్ష - కార్నేషన్ డి) మామిడి, పనస, సపోట

3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు

4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు డి) ఏప్రిల్ మాసం

5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటిపక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి


6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి సి) ప్రక్క కొమ్మలు వస్తాయి డి) ఆకులు తెల్లగా మారిపోతాయి

7. ఖరీఫ్ సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైన సమయం ఏది?
ఎ) మే-జూన్ మొదటి వారము బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు

8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ–632) అనునవి ఏ పంట రకాలు?
ఎ) సంకర వరి బి) సంకర పత్తి సి) గోగు డి) జనుము

సమాధానాలు

1) సి 2) సి 3) ఎ 4) డి
5) ఎ 6) ఎ 7) సి 8) డి



ప్రకృతి అందాలలో శివుడి కొలువు

చుట్టూ కొండలు.. అటవీ ప్రాంతం.. కలువ పూలతో కళకళలాడే కోనేరు అందాల మధ్య పరమేశ్వరుడి కొలువై ఉన్నాడు. వెల్దుర్తి మండలంలోని బస్వాపూర్‌లో భ్రమరాంభ సహిత మల్లికార్జునస్వామి ఆలయం వెలియగా.. గుట్టపై పెద్ద బండ కింద గుహలో లింగం రూపంలో కొలువై ఉన్నాడు. – న్యూస్‌టుడే, వెల్దుర్తి

ఎండి మోడు చిగురు తొడిగిన వేళ

ఎండిపోయిన మోడు వారిన వృక్షం చుట్టూ పచ్చదనం చిగురు తొడుగుతోంది. పూర్తిగా ఎండిన చెట్టుకు కింది వేరు భాగం నుంచి ఇలా పచ్చదనం విరబూస్తుండటం విశేషం. పెద్దశంకరంపేట మండలం తిర్మలాపురం శివారులోని ఓ పంట చేను వద్ద ఈ చిత్రం కనిపిస్తుంది.

– న్యూస్‌టుడే, పెద్దశంకరంపేట



బొమ్మలు చెప్పే కథ

పుడమికి పచ్చాని రంగేసినట్లు..

ఈ చిత్రం చూస్తే ఏమనిపిస్తోంది.. పచ్చని పొలానికి అక్కడక్కడ జూళ్లుగా కనిపిస్తున్నాయి కదూ.. శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల సమీపంలో వేసిన శనగ పంట పచ్చదనంతో కళకళలాడుతోంది. ఈ పొలం మధ్యలో అక్కడక్కడ ఇలా గడ్డితో జూళ్లులాగా ఉంచడంతో పెద్దగొట్టిముక్ల నుంచి సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు వెళ్లే ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. – న్యూస్‌టుడే, శివ్వంపేట





పంటకు.. చీర కట్టు..

రైతులు తాము సాగు చేసిన పంటలను అడవి పందులు, ఇతర జీవాల నుంచి కాపాడుకోవడానికి నానారకాల పాట్లు పడుతున్నారు. శివ్వంపేటలో కూరగాయ పంట, మొక్కజొన్న చుట్టూ ఇలా చీరలను కట్టి రక్షణ పొందుతున్నారు. పంట చుట్టూరా చీర కట్టుతో దూరం నుంచి చూసేవారు భళారే అనక ఉండలేరు.

– న్యూస్‌టుడే, శివ్వంపేట



ఒక్క కాయ.. నాలుగు చిప్పలు

సహజంగా ఓ కొబ్బరికాయ కొడితే రెండు చిప్పలు మన చేతికి వస్తాయి. అయితే ఈ చిత్రంలో చూస్తున్నారుగా నాలుగు చిప్పలు కనిపిస్తున్నాయి.. నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట జలహనుమాన్ ఆలయంలో శనివారం ఓ భక్తుడు తాను తీసుకొచ్చిన కొబ్బరికాయను కొట్టగా ఇలా దర్శనమిచ్చాయి.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్

వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం



అమ్మవారికి అభిషేకం

చిలప్‌చెడ్: మంజీరా తీరాన చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ గ్రామ శివారులో కొలువుదీరిన చాముండేశ్వరీ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జ్వాలా కిరీటం, 18 హస్తాలతో అందరికీ దర్శనమిచ్చే చాముండేశ్వరీ మాత ఆలయంలో వేడుకలు శనివారం ఆలయ శాక్తమండలి ఆధ్వర్యంలో తొలిరోజు కార్యక్రమాలను కనులవిందుగా కొనసాగించారు. ఉదయం ఆలయ ప్రాంగణానికి సమీపంలో ప్రవహిస్తున్న మంజీరా నుంచి 108 కడవలతో జలాన్ని అభిషేకం కోసం ఊరేగింపుగా తీసుకొచ్చారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వస్తివాచనం, అఖండ దీపారధన, కలశ స్థాపన వంటి పూజలు చేపట్టారు. భారీగా భక్తులు తరలిరావడంతో అమ్మవారి నామస్మరణతో ఆలయం మార్మోగింది. మహచండీ, మహావిద్య, చాముండేశ్వరీ సహక్షర మంత్రమాల పారాయణాలు రాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. మంజీరాలో స్నానాల ఘట్టాల వద్ద ప్రమాదాల సూచికల ఏర్పాటుతో పాటు పోలీసులు నిఘా ఏర్పాటుచేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. భక్తులకు అనుగుణంగా ఆలయ నిర్వాహక కమిటీ పలు సదుపాయాలను కల్పించింది. ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఆలయ శాక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అభిషేకానికి మంజీరా జలాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; **2.** కల్పన. భూపాలపల్లి; **3.** జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; **4.** ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; **5.** టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; **6.** పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, **7.** ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, **8.** జె. దుర్గాభవాని, గోదావరిఖని; **9.** టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; **10.** శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల ఎంపికలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి 56 మంది క్రీడాకారిణులు హాజరవగా, 18 మందితో కూడిన జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా జట్టు క్రీడాకారిణులను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు రూపేందర్, శోభారాణి, గీత, సుదర్శనం, ఫుట్‌బాల్ క్లబ్ సభ్యులు చైత్య, కర్ణ, బాలకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు వీరే: నందిని (నార్సింగి), సుజాత (కౌడిపల్లి), నయోమి (నారాయణ్‌ఖేడ్), ప్రత్యూష (నారాయణ్‌ఖేడ్), రంజిత (నారాయణ్‌ఖేడ్), శైలజ (నారాయణ్‌ఖేడ్), శనుబాయి (నారాయణ్‌ఖేడ్), సింధు (టేక్మాల్), నవ్య (మెదక్), బూలి (రామాయంపేట), రోజా (టేక్మాల్), శశికళ (మెదక్), వీణ (రామాయంపేట), నిఖిత (మెదక్), జయమ్మ (చిన్నకోడూరు), ప్రేమలత (చిన్నకోడూరు), అనూష (రామాయంపేట), రవళి (సిద్దిపేట).



ఇందిరా గాంధీ స్టేడియంలో ఫుట్ బాల్ క్రీడాకారుల ఎంపికలు

9న సిద్దిపేటలో ఉద్యోగమేళా

సిద్దిపేట: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 9న ఉదయం 9గంటలకు ఉద్యోగ మేళ నిర్వహిస్తామని డీఆర్‌డీఓ స్వామిగౌడ్ తెలిపారు. సిద్దిపేటలో శనివారం వారు మాట్లాడుతూ.. అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టు, సహాయ ఫార్మసిస్టు ఉద్యోగాలకు ఈ ప్రక్రియ చేపటామన్నారు. 70 వరకు ఉద్యోగాలు ఉన్నాయనీ, డీ, బీ, ఎంఫార్మసీ చదివిన అభ్యర్థులు దీనికి అర్హులన్నారు. రూ. 9600 నుంచి రూ.16 వేల వరకు జీతం ఇస్తారన్నారు. సహాయ ఫార్మసిస్టు పోస్టులు 250 ఉన్నాయనీ, ఎస్సెసీ, ఇంటర్, డిగ్రీ, డీ, బీ, ఎం ఫార్మసీ చదివిన వారు అర్హులనీ, రూ.8,600- రూ.15,000 జీతం ఇస్తారన్నారు. 18-35 ఏళ్ల వయసున్న వారు మేళాకు రావాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఇన్సెంటీవ్, బోనస్ ఇస్తారని చెప్పారు. ఆసక్తి కలిగిన జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువత హాజరుకావాలని కోరారు.

నర్సాపూర్

నర్సాపూర్ సీఐగా శ్రీనివాస్‌రెడ్డి

నర్సాపూర్: నర్సాపూర్ సీఐ తిరుపతిరాజు బదిలీ అయ్యారు. సిద్దిపేట పోలీస్ కంట్రోల్‌రూంకు ఆయనను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సిద్దిపేట వన్‌టౌన్ ఎస్సైగా పని చేస్తూ సీఐగా పదోన్నతి పొందిన శ్రీనివాస్‌రెడ్డిని నర్సాపూర్‌కు బదిలీ చేశారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆశాఖ వర్గాలు తెలిపాయి.

అదనపు గదుల వృథాకు అయిదేళ్లు..!

- కూకట్లపల్లిలో నిరుపయోగంగా శివారు పాఠశాల భవనం
- కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోని అధికారులు

న్యూస్‌టుడే, కౌడిపల్లి

పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బీఆర్‌జీఎఫ్, సర్వశిక్షా అభియాన్ పథకాల కింద ప్రభుత్వం కూకట్లపల్లిలో అదనపు తరగతి గదులను నిర్మించింది. వీటితోపాటు శౌచాలయాలు, వంట గదులను నిర్మించేందుకు రూ.లక్షలు ఖర్చు చేసింది. కానీ ఇవి ఐదేళ్లుగా నిరుపయోగంలో ఉన్నాయి. పాఠశాల ఆవరణ ముళ్లపొదలతో నిండిపోయింది. ఈ గదులను వినియోగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ భారతి హొళికెరి పాఠశాలను సందర్శించి వినియోగించాలని ఆదేశించినా ఫలితం లేదు. ఈ గదులను గతేడాది నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. అయినా తరగతులను నిర్వహించలేదు. పాత భవనంలోనే అరకొర వసతుల మధ్య ప్రాథమిక పాఠశాలను కొనసాగిస్తున్నారే తప్ప సమస్యను


గ్రామంలోని ప్రాథమిక పాఠశాల


గ్రామ శివారులోని అదనపు తరగతి గదులు

పట్టించుకోవటం లేదు.

పాత భవనంలోనే నిర్వహణ

గ్రామంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు పాత భవనంలోనే పాఠశాలను నిర్వహిస్తున్నారు. దాదాపు 100 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాత భవనం గ్రామ నడిబొడ్డున ఉంది. అదనపు గదులు గ్రామ శివారులో ఉన్నాయి. వీటిని దగ్గరలోనే నిర్మించి ఉంటే ఇబ్బంది ఉండేది కాదు. దూరంగా ఉండటం వల్ల రెండు పాఠశాలల మధ్య రాకపోకలు సాగించేందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవస్థగా మారింది.

గదుల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం...

– ప్రభురెడ్డి, ప్రధానోపాధ్యాయుడు

గ్రామ శివారులో ఉన్న అదనపు గదుల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. ఆట స్థలంతోపాటు నీటి సౌకర్యం కూడా కల్పించాల్సి ఉంది. పాఠశాల ఆవరణలో రాళ్లు, బండలు ఉండడం ఇబ్బందిగా ఉంది.


పాఠశాల ఆవరణలో శౌచాలయాలు

పాలనాధికారి ఆదేశించినా ప్రయోజనం లేదు

నాలుగు నెలల క్రితం జిల్లా పాలనాధికారి భారతి హొళికెరి పాఠశాలను సందర్శించారు. పాఠశాల ముందు ఆట స్థలం లేక ఎగుడుదిగుడుగా ఉండి బండలు ఉండడం వల్ల మొరంపోసి నింపాలని ఆదేశించారు. వెంటనే ఆటస్థలం ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అప్పటి ఇన్‌ఛార్జి ఎంపీడీఓగా ఉన్న సత్యనారాయణ, ఎంఈఓ చంద్రశేఖర్‌ను ఆదేశించినా ప్రయోజనం లేకుండాపోయింది. పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ పథకం కింద మొరంపోసి బాగు చేయాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు.

వినియోగంలోకి తీసుకొస్తాం...

– చంద్రశేఖర్, ఎంఈఓ

అదనపు గదులను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటాం. పాలనాధికారి కూడా ఇదే విషయంపై మమ్మల్ని ఆదేశించారు. పాఠశాల ముందు ఆట స్థలం కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. ఎంపీపీ, ఎంపీడీవో, గ్రామ సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం.

ఆలయాల్లో భక్తుల పూజలు


అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

కుకునూర్ (వెల్దుర్తి): మండలంలోని కుకునూర్ గ్రామ పంచాయతీలోని భ్రమరాంభ సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, మెట్ల పూజ చేసి అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో కుకునూర్, బస్వాపూర్, వెల్దుర్తి తదితర గ్రామాలకు చెందిన అయ్యప్ప, గురుస్వాములు పాల్గొన్నారు.

నర్సాపూర్: నర్సాపూర్‌కు చెందిన శివస్వాములు లక్ష్మీనారాయణస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరప్పగురూజీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్రగా శివ్వంపేట మండలం చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. పాటలు పాడుతూ సందడిగా పాదయాత్రను కొనసాగించారు. ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వీరప్పగురూజీ తెలిపారు. కార్యక్రమంలో శివస్వాములు సత్యంగౌడ్, ఆంజనేయులుగౌడ్, హన్మంత్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

జలహనుమాన్ ఆలయంలో ..

పెద్దచింతకుంట(నర్సాపూర్ రూరల్): మండలంలోని పెద్దచింతకుంట జలహనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ వ్రతాలు, చందనాలంకరణ కార్యక్రమం చేపట్టి నవగ్రహాలు, పోచమ్మతల్లి, గణపతిపూజలు చేశారు. ఉదయం నుంచి భక్తులు దైవదర్శనం చేసుకున్నారు. ఆలయం వద్ద దాతల సహకారంతో వారంలో రెండు రోజులు అన్నదానం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పత్రాల ప్రభుగౌడ్, గుండే యాదయ్య, బామనగారి మాణయ్య, రాజేశంగుప్త తదితరులు ఉన్నారు.

చాకరిమెట్ల, చిన్నగొట్టిముక్ల (శివ్వంపేట): మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామం చాకరిమెట్లలో శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూ దస్త్రాల ప్రక్షాళన త్వరగా పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు

నర్సాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో భూ దస్త్రాల ప్రక్షాళన త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ మనోహర చక్రవర్తి వీఆర్వోలకు సూచించారు. మండల పరిధి వీఆర్వోలతో తన కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిచేసిన దస్త్రాలను మెదక్ ఆర్డీవో నగేశ్ పరిశీలించడానికి వస్తున్నట్లు తెలిపారు. మండల ఇన్‌ఛార్జి బాధ్యతలు మెదక్ ఆర్డీవోకు అప్పగించినట్లు తెలిపారు. వీఆర్వోలు పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. ఆర్ఐ ప్రభాకర్, వీఆర్వోలు గణేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సాయిలు, ధన్‌సింగ్ తదితరులున్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా సేవా కార్యక్రమాలు


నాగారంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు


శెట్టిపల్లికలాన్‌లో ర్యాలీగా వలంటీర్లు,అధ్యాపకులు

హత్నూర: కూకట్‌పల్లిలోని ప్రగతి జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం హత్నూర మండలం నాగారంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) శిబిరాన్ని నిర్వహించారు. 250 మంది కళాశాల విద్యార్థులు వారం రోజులపాటు జరిగే వివిధ సేవా కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. నాగారం గ్రామ పరిధిలోని రొయ్యపల్లి, అక్వంచగూడ, కొడిపాక, శేర్ఖాన్‌పల్లి గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను చేపడతారని శిబిరం నిర్వాహకులు తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రావు మాట్లాడుతూ.. కేవలం చదువుకే పరిమితం కాకుండా నిత్యం ప్రజలతో మమేకం అయ్యేలా విద్యార్థులతో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేయిస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటరామిరెడ్డి, చెన్నయ్య, మూర్తి, సర్పంచి ఎల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) శిబిరాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయని జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి, సర్పంచుల ఫోరం వెల్దుర్తి మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ బాధ్యుడు డాక్టర్ గోపి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం ప్రారంభం సందర్భంగా వెల్దుర్తిలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అందరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, విద్యార్థులకు ఈ అలవాటు ఎంతో ఉపయోగకరమని వారు చెప్పారు. వెల్దుర్తిలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్‌కు సంబంధించిన రెండు యూనిట్లు ఐదేళ్లుగా మండలంలోని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు డాక్టర్ గోపి తెలిపారు. ఈ సందర్భంగా యూనిట్-1 విద్యార్థులు వెల్దుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పిచ్చి మొక్కలను తొలగించారు. యూనిట్-2 విద్యార్థులు బాధ్యులు రాజేశ్వర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. వెల్దుర్తి సర్పంచి, శెట్టిపల్లికలాన్ సర్పంచి మల్లయ్య పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

హత్నూర, న్యూస్‌టుడే: మండల పరిధి తుర్కల ఖానాపూర్ గ్రామంలోని ఎన్‌సీఎల్ పరిశ్రమలో కార్మిక సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఎస్.సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శిగా సి. హెచ్. భిక్షపతి, సంయుక్త కార్యదర్శిగా సి. హెచ్ మల్లేశం, కోశాధికారులుగా టి.భాస్కర్‌గౌడ్, కె.శంకర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ..కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

చదువుతో పాటు ఆటలూ అవసరమే..


విద్యార్థులతో కరచాలనం చేస్తున్న ప్రిన్సిపల్

నర్సాపూర్: విద్యార్థులకు చదువుతో పాటు ఆటలూ ఎంతో అవసరమని ప్రిన్సిపల్ రవీందర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మూడు రోజుల పాటు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామన్నారు. ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి ఆటలు దోహదపడతాయన్నారు. అధ్యాపకులు నాగరాజు, వీరాంజనేయులు, ప్రీతి, మానస తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

శివ్వంపేట, న్యూస్‌టుడే: గ్యాస్ కోసం నమోదు చేసుకున్న తమ ఏజెన్సీ పరిధిలోని వినియోగదారులకు 48 గంటల్లో గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని స్థానిక వెంకటరమణ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. సిలిండర్ల పంపిణీలో ఇబ్బందులు తలెత్తితే 08458-258777, 9908083334 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. సిలిండర్ లీకైతే వెంటనే తీసుకురావాలన్నారు.

ఇంటి పన్నులు శతశాతం వసూలు చేయాలి

కౌడిపల్లి: ఈనెల 15 వరకు ఇంటి పన్నులు శతశాతం వసూలయ్యేలా కృషి చేయాలని మండల పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో కార్యదర్శులతో సమావేశాన్ని ఎంపీపీ చిలుములు పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లోని రక్షిత మంచినీటి ట్యాంకులకు రంగులు వేయించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలకు శౌచాలయాల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు.

నర్సాపూర్

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

చిలప్‌చెడ్: మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో శనివారం వైద్యులు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ పశువుల పాకలవద్దనే టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో 536 పశువులకు టీకాలు వేశామని దీంతో రోగ నిరోధక శక్తితో పాటు, రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. వైద్యుడు వీరారెడ్డి, గోపాలమిత్ర దశరథ ఉన్నారు.



గుండ్లమాచునూర్‌లో కూలీలు దొరకక చేనులో ఎండుతున్న పత్తి

తెల్ల బంగారానికి కూలీల కొరత

- పెరిగిన కూలితో రైతన్న దిగులు
- వర్షాభావంతో తగ్గిన దిగుబడులు

న్యూస్‌టుడే, హత్నూర : అతివృష్టి.. అనావృష్టి ఈ రెండింటిలో ఏ ఒకటి సంభవించినా చివరకు నష్టపోయేది రైతే. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతకు అదే పరిస్థితి ఎదురైంది. అతివృష్టి సృష్టించిన కుండపోత వర్షం బీభత్సానికి అన్నదాత అతలాకుతలమయ్యాడు. శ్రమను నమ్ముకుని ఆరుగాలం శ్రమించే కర్షకుడు తన రెక్కల కష్టాన్ని చేతులారా కోల్పోయాడు. వీరిలో పత్తి సాగు చేసినా రైతుల పరిస్థితి..కన్నీటి కష్టాలు దయనీయం. తెల్ల బంగారంగా పిలువబడే పత్తి పండించిన చాలా మంది రైతులకు పంట చేతికి అందివచ్చే దశలో వర్షం సృష్టించిన అపార నష్టంతో కోలుకోని విధంగా దెబ్బతిన్నాడు. ఈ నేపథ్యంలో భారీగా తగ్గిన దిగుబడులకు..పత్తి తీసేందుకు కూలీల కొరత ఇలా అన్నీ తోడై పెట్టుబడులు, ఖర్చుల భారాన్ని తట్టుకోలేక ఆర్థికంగా చితికిపోయాడు. గడ్డుపరిస్థితుల కారణంగా కన్నీటి నష్టాలను చవిచూస్తున్న రైతన్నలు సాగుకు దూరం కావాల్సిన పరిస్థితుల్ని ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్నారు.

పెరిగిన పత్తి సాగు

హత్నూర మండలంలో గతంతో పోలిస్తే ఖరీఫ్‌లో పత్తి సాగు గణనీయంగా పెరిగింది. సన్నా, చిన్నా, పెద్ద రైతులు పత్తి సాగు వైపు దృష్టి సారించడంతో సాగు విస్తీర్ణం పెరిగింది. మండల వ్యాప్తంగా 5 వేల హెక్టార్లలో పత్తి సాగు అయినట్లు వ్యవసాయ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. చేనులో విత్తనం నాటిన సమయంలో వాతావరణ పరిస్థితులు సానుకూలంగానే ఉన్నాయి. పూత, కాత సమయంలో ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షం పచ్చని పత్తి చేలను నాశనం చేసింది. పూత పూర్తిగా రాలిపోయి ఏపుగా పెరిగిన మొక్కలు సైతం నేలవాలాయి. రోజుల తరబడి బురదనీటిలో మునిగిన కాయలు కుళ్లిపోయి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపింది.

అప్పులు చేసి మరీ..

ఈసారి పత్తి సాగు చేసిన రైతులకు కోలుకోలేని విధంగా నష్టం వాటిల్లింది. ధర ఎక్కువగా ఉంటుందన్న భ్రమలో పడి చాలా మంది రైతులు సంప్రదాయ పంటలను వదులుకుని పత్తిసాగు చేసి తీవ్రంగా నష్టపోయిన వారే అధికంగా ఉన్నారు. గతేడాది ఎకరానికి సుమారు 12 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. రూ.5 వేలు వరకు ధర బాగానే పలికింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని పత్తివైపు మొగ్గు చూపిన రైతుల అంచనాలు తారుమారు అయ్యాయి. వర్షం సృష్టించిన బీభత్సానికి ఎకరాల కొద్దీ పత్తి చేలు నాశనమయ్యాయి. చేనులో విత్తనం నాటింది మొదలు కలుపు, ఎరువులు, దంతెలు, పురుగుల మందుల పిచికారి, పత్తితీతకు అయిన ఖర్చులకు వచ్చిన దిగుబడులకు ఏమాత్రం సరిపోవడం లేదు. రెక్కల కష్టాన్ని అటుంచితే పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి చేతికి అందక రైతులు అప్పులపాలయ్యారు. వీరిలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

అన్ని విధాలుగా..

ప్రకృతి ప్రకోపానికి అతలాకుతలమయిన రైతులను కూలీల కొరత వెంటాడుతోంది. పత్తి తీయడానికి నిత్యం పడరాని పాట్లు పడుతున్నారు. కూలీలు దొరకకపోవడంతో ఇతర గ్రామాలు, మండలాల నుంచి ప్రతి రోజూ కూలీలను తీసుకుని వచ్చి పని వెళ్లదీసుకుంటున్నారు. రవాణా ఖర్చుల్ని భరిస్తున్నా కూలీలు రావడం లేదని రైతులు వాపోతున్నారు. అతి కష్టం మీద ఎకరానికి 8 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చాయి. నిజానికి మార్చి, ఏప్రిల్ వరకు పత్తి పండేది. కానీ ఈసారి మూడు నెలల ముందే జనవరికి పూర్తయింది. మొదట్లో రూ.3 వేలు నుంచి రూ.3800 వరకు పలికిన ధర రైతుల వద్ద పత్తి అయిపోయిన తర్వాత ప్రస్తుతం మార్కెట్‌లో ధర రూ.5 వేలకు చేరింది. దిగుబడులు, అధిక కూలి డబ్బులు, ధర విషయంలో ఇలా అన్ని విధాలుగా ఆర్థికంగా రైతులు నష్టపోతున్నారు.

వైభవంగా పల్లకీ సేవ



సత్యసాయిబాబా పటాన్ని ఊరేగిస్తున్న భక్తులు

కౌడిపల్లి: శ్రీభగవాన్ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలో పల్లకీ సేవ నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయంలో సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లకిలో స్వామివారిని గ్రామంలో పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమాన్ ఆలయం వద్ద భగవాన్‌శ్రీ సత్యసాయి భజన మండలి ఆవిర్భావం జరిగింది. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి రాష్ట్ర సమన్వయకర్త వి.జగన్నాథరావు, జిల్లా సలహాదారు సాయిబాబా, జిల్లా సేవాదళ్ సమన్వయకర్త వై.శంకరయ్య, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్తలు రాపర్తి పెంటయ్య, వీరయ్య, జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్, మహిళా సేవాదళ్ ఇన్‌చార్జి రుక్మిణి, మహిళా సమన్వయకర్త పద్మ, మండల పరిషత్తు అధ్యక్షురాలు పద్మ, గ్రామ ఉపసర్పంచి వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక భజనమండలి సభ్యులు, తెరాస ముఖ్య నాయకుడు నర్సింహారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులతో బోధన మెరుగు



డిజిటల్ తరగతులను పరిశీలిస్తున్న ఎంఈవో

కొల్చారం: విద్యార్థులు బోధనాంశాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతున్నారని మండల విద్యాధికారి నీలకంఠం పేర్కొన్నారు. మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంకురబోధన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత మెరుగుపడుతుందని తెలిపారు. డిజిటల్ తరగతులతో చురుకుగా విషయ పరిజ్ఞానాన్ని పొందగల్గుతున్నారని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

అంధులకు చేయూతనందించాలి



వంటసామగ్రిని అందజేస్తున్న పీఎఫ్ కమిషనర్

నర్సాపూర్: ప్రతి ఒక్కరూ అంధులను ఆదరించి, వారికి చేయూతనివ్వాలని పటాన్‌చెరు ఉపప్రాంతీయ పీఎఫ్ కార్యాలయ కమిషనర్ కృష్ణశంకర్ అన్నారు. పట్టణంలోని ఈపీఎఫ్ సంస్థ దాతృత్వ విభాగం ఆధ్వర్యంలో సాయిబాబ అంధుల పాఠశాలకు రూ.20వేల విలువైన వంట సామగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆత్మస్థైర్యంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ పావని మాట్లాడుతూ.. ఎప్పటికీ తమ సహకారాన్ని పాఠశాలకు అందిస్తామన్నారు. అంధుడు ప్రభాకర్ సేవానిరతిని ఆమె ప్రశంసించారు. కార్యక్రమంలో సమన్వయకర్త జనార్దన్, పాఠశాల వ్యవస్థాపక ప్రిన్సిపల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కౌడిపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నాయకులు సంఘ కాలమానిని ఆవిష్కరించారు. మండల విద్యాధికారి చంద్రశేఖర్, టీపీటీఎఫ్ జిల్లా బాధ్యులు హరికృష్ణ, యాదగిరి, ఉమ్మడి మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రాధాకృష్ణ, రతన్, యాదయ్య, రాజశేఖర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రావు, దివాకర్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

శివ్వంపేట: ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శివ్వంపేట ఏఎస్సై మోహినొద్దీన్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని ఇండియన్ బ్యాంకు వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. లావాదేవీల నిర్వహణ సమయంలో ఖాతాదారులు తమ బ్యాంకు వివరాలు అపరిచితులకు తెలపవద్దన్నారు.

భూముల క్షేత్రస్థాయి పరిశీలన

నర్సాపూర్: పట్టణంలోని 79సర్వేనెంబర్‌లో ఆక్రమణకు గురైన భూములను క్షేత్రస్థాయిలో శనివారం తహసీల్దార్ మనోహరచక్రవర్తి పరిశీలించారు. సర్వేనంబరులో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములు, ఆక్రమణకు గురవుతున్న స్థలాలు, అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. అక్రమంగా ఆక్రమించినవారికి తాఖీదులు ఇస్తామన్నారు. వృధాగా ఉన్న ప్రభుత్వ భూముల హద్దులు గుర్తించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆయన వెంట ఆర్ఐ ప్రభాకర్, వీఆర్వో గణేష్, జూనియర్ సహాయకులు నాగరాజు తదితరులున్నారు.

గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నర్సాపూర్: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసొసైటీ పరిధిలోని ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్ష నోటిఫికేషన్ విడుదల అయ్యిందని ఆ సొసైటీకి చెందిన స్థానిక కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సొసైటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్-4, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్-2, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్-1 కళాశాలలను నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలల్లో ఇంటర్‌తో పాటు ఐఐటీకోసం కేంద్రాలు ఉంటాయన్నారు. వందశాతం ప్రవేశాలు గిరిజన విద్యార్థులకేనన్నారు. 2018 మార్చిలో పదోతరగతి పరీక్షలు రాసే వారు ప్రవేశపరీక్ష రాసేందుకు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఉపసభాపతికి శుభాకాంక్షల వెల్లువ



పద్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ



రక్తదానం చేస్తున్న తెరాస నాయకుడు వెంకట్‌రెడ్డి

శివ్వంపేట: ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శివ్వంపేట మండల తెరాస ప్రజాప్రతినిధులు, నాయకులు హైదరాబాద్‌లో శనివారం ఆమెను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఇన్‌చార్జి, రత్నాపూర్ ఎంపీటీసీ సభ్యుడు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ ఏఎంసీ ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, రమేశ్‌గుప్త, సహకార సంఘం ఛైర్మన్ వెంకట్‌రాంరెడ్డి తదితరులు పద్మాదేవేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచి, తెరాస నాయకుడు గొర్రె వెంకట్‌రెడ్డి మెదక్‌లో రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.

వెల్దుర్తి: ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డికి శనివారం వెల్దుర్తి ఎంపీపీ సునీతరెడ్డి, ఆమె భర్త తెరాస జిల్లా నాయకుడు ప్రతాప్‌రెడ్డిలు మెదక్ క్యాంపు కార్యాలయంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులు ఉప సభాపతిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

అసంపూర్తిగా నిలిచిన పనులు



పనులు నిలిచిపోయిన మత్స్య కారుల భవనం

చిలప్‌చెడ్: ప్రభుత్వం మత్స్యశాఖ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన సాముహిక భవనాల ఏర్పాటు మండలం పరిధిలోని జగ్గంపేటలోని భవన నిర్మాణ పనులు అధికారుల పర్యవేక్షణ లోపంతో మధ్యలోనే నిలిచిపోయాయని శనివారం గ్రామ మత్స్యకారులు తెలిపారు. నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. పనులు ప్రారంభించి దాదాపు సంవత్సరం అవుతున్న పనులు మాత్రం ముందుకు సాగడం లేదని వారు వాపోయారు. ప్రారంభం మొదట్లో చుట్టపుచూపుగా వచ్చిన పీఆర్ఏఈ పనులు నిలిచిపోయాయన్న విషయాన్ని తన దృష్టికి తీసుకువెళ్లినా గుత్తేదారుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.